# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 29, జూన్ 2023 16 పేజీలు


## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజిగిరి షరీఫ్ దర్గా



2వ పేజీలో...



2 లో..

# రైస్ మిల్లర్ల మాయాజాలం

- రైతుల ధాన్యంలో భారీగా కోతలు - లబోదిబోమంటున్న రైతులు



**చందుర్తి, ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో విక్రయించగా ఇదే అదనుగా భావించిన రైస్‌మిల్లర్లు భారీగా కోతలు విధించారు. చందుర్తి సింగిల్విండో పరిధిలో పెద్ద ఎత్తున ధాన్యంలో కోతలు విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కొక్క బస్తా 42 కిలోల 600 గ్రాములకు రైతుల ఇష్టం మేరకు తూకం వేయగా తరుగు పేరిట రైస్ మిల్లర్లు 44 కిలోలకు ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నారు.

## కంటి శాస్త్ర చికిత్సకు అందుబాటులోకి వచ్చిన

# అత్యాధునిక ఫాకో మిషన్



2 లో..

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కంటి సమస్యలతో భాదపడే వారికి ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అదునాతన కంటి ఆపరేషన్ చేసే ఫాకో యంత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన పరికరాల ద్వారా కాంటరాక్ట్ ఆపరేషన్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫాకో మిషన్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాకో మిషన్ గురించి కలెక్టర్ వివరిస్తూ, కంటి సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలను అందించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షలతో ఫాకో మిషన్‌లను అందించిందన్నారు.

## స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా

# పని చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16లో...

# గ్రూప్ 4 పరీక్ష సజావుగా నిర్వహించాలి

- ఉదయం 9.45.. మాధ్యాహ్నం 2.15 లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- పరీక్ష కేంద్రంలోకి మొబైల్ సహ ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను అనుమతించవద్దు
- జిల్లాలో 50 పరీక్ష కేంద్రాల్లో 14 వేల 11 మందికి పరీక్ష నిర్వహణ
- జూలై 1న నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త:** జిల్లాలో జూలై 1న నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.



# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజిగిరి షరీఫ్ దర్గా

మొదటి పేజీ తురువాయి..

- సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ దర్గా
- మత సామరస్యానికి ప్రతీక వైషమ్యాలకు చరమగీతిక



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలోని ప్రముఖ పుణ్యం క్షేత్రం హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహ్మోతుల్లహ్ ఆలై దర్గా ఉర్స్ ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల, మత, వర్గ, సామాజిక వైషమ్యాలకు అతీతంగా జరిగే ఉర్స్ ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. బిజిగిరి షరీష్ ఉర్సు ఉత్సవాలు బక్రీద్ పండుగ పర్వదినం 29.06.2023 నుండి 01.07.2023 వరకు కొనసాగే ఈ ఉత్సవాల్లో భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళీ దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని, కోరికలు నేరవేరాలని కోరుకుంటారు. తెలంగాణలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రం దర్గాను 11వ శతాబ్ధంలో నిర్మించారు. సుమారు 863 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహ్మోతుల్లాహ్ ఆలైతో పాటు ఆయన సొదరుడైన హజ్రత్ సయ్యద్ ఆజ్మత్ షావళీ వీరి కుమారులైన హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళీ, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావళీ సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్లు దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం గల ఈ దర్గా ఉంది. ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్‌లోని సూక్తులను ప్రజలకు తెలియజేస్తూ మధ్య యుగకాలంలో అరబ్ దేశం నుండి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మానవత్వమే మతం అని, విశ్వమానవ సమానత్వాన్ని చాటుతు బిజిగిరి షరీఫ్ చేరుకుని దర్గాను నిర్మించుకున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావళీ తన జీవితకాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం గడుపగలిగారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జిల్ హజ్ మాసంలో 29 తేది నుండి రెండు రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను హజ్రత్ సయ్యద్ ఇంకుషావళీ తీరుస్తారని ప్రసిద్ధి.

**ఉర్సు ఉత్సవాలు..:** ఉర్సు ఉత్సవాల సందర్భంగా 29వ తేది గురువారం బక్రీద్ పండుగ రోజున సాయంత్రం గుసుల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతావళి మహ్మోద్ అక్బర్ అలీ కమిటి అధ్యక్షులు మహ్మోల్ ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగే చాదర్‌గుల్ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైద్రాబాద్ నుండి తెచ్చిన ప్రత్యేక చాదర్లు ఆదివారం సాయంత్రం దర్గాలోని సమాధులను అలంకరించనున్నారు. మత గురువులు మౌలానా నౌమాన్ హష్మీ, మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్ధనలు చేయనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు జనాబ్ హాజీ బాబర్ సలీం పాషా హైదరాబాద్ నుండి తెచ్చే చాదర్లను ప్రత్యేకంగా అలంకరించునున్నారు. బక్రీద్ పర్వదినం రాత్రి ముఖ్య ఘట్టమైన సంధల్ షరీఫ్ ( గ్రంథలేపనం)ను మొల్లపల్లె పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో అలరింపజేస్తారు. ఉర్స్ సందర్భంగా మహ్మోద్ ప్రవక్త ఉపదేశాలను అలపిస్తూ ఖవ్వాలీ సమ్మేళనాలు జరుపుతారు. కొత్తగూడెం వాస్తవ్యులు కీ.శే. గాజీ గోవర్ధన్ స్మారకార్ధం వారి యొక్క కుటుంబ సభ్యులు, మిత్రబృందం ఉర్స్‌లకు వచ్చే దర్గా భక్తులకు ఆదివారం రాత్రి అన్నదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి 30న శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర టూరిజం శాఖ డెవలప్‌మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, తహశీల్ధార్ బండి రాజేశ్వరి, జడ్‌పిటిసి శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట మండల ఎంపిపి దొడ్డే మమత, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు మమత, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, బిజిగిరిషరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి సదయ్య, బిజిగిరి షరీఫ్ గ్రామ ఎంపిటిసి రాచపల్లి రాజయ్య తదితరులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ఉత్సవాలలో పాల్గొననున్నారు. హజరయ్యే భక్తులకు హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి, జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్, జమ్మికుంట ఎస్ఐ యూనస్ అహ్మోద్, పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నారు.

**భక్తుల నమ్మకం..:** ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రక చిహ్నంగా నిలిచిన ఈ దర్గాపై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్స్ ఉత్సవాలకు హిందూ, ముస్లిం, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. దర్గా షరీఫ్ మన దేశంలోని మత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది. అనేక రుగ్మతలు, దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదుట పడిన తర్వాత " కందురు " పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు.

**ఉత్సవాలకు ఏర్పాటు...** దర్గా ముతావళి కమిటి దర్గాను, చారిత్రాత్మక కట్టడాలకు రంగులు వేయించారు. దర్గాను రంగు రంగులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాలకు హజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, విద్యుత్, వసతి సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గాముతావళి మహ్మోద్ అక్బర్ అలీ, దర్గాముతావళి కమిటి అధ్యక్షులు మహ్మోద్ ఇక్బాల్ తెలిపారు.

# గ్రూప్ 4 పరీక్ష సజావుగా నిర్వహించాలి

మొదటి పేజీ తురువాయి..

బుదవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖిమ్యానాయక్‌లతో కలిసి జిల్లాలో జూలై 1న నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్ష సన్నద్దతపై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ జూలై 1న టిఎస్‌పిఎస్‌సి ద్వారా నిర్వహించే గ్రూప్ 4 పరీక్షకు జిల్లాలో నియమ నిబందనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి అభ్యర్ధులు సజావుగా పరీక్షలు రాసే విదంగా చూడాలని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. జూలై 1న ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నాం 12.30 మొదటి పేపర్, మద్యాహ్నాం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ పరీక్ష ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 14 వేల 11 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఇందుకోసం 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి గైడ్‌లైన్స్‌ను ప్రతి ఒకరు చదివి నిబందనలు పాటించాలని లైజనింగన అధికారులు, చీఫ్ సూపరిండెంట్‌లు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా సందర్శించి తాగునీరు, విద్యుత్, సీటింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు ఇతర వసతులను చూసుకోవాలన్నారు. పరీక్ష రోజు పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో జిరాక్స్‌సెంటర్‌లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో టిఎస్‌పిఎస్‌సి గైడ్‌లైన్స్ ప్రకారం పూర్తిగా అమలు చేయాల్సిన బాద్యత చీఫ్ సూపరిండెంట్‌లదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఆశ, ఎఎన్ఎంలను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయలన్నారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు వెళ్లే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదని అభ్యర్థులు ఆభరణాలు దరించి రావద్దని పరీక్ష రోజున చెప్పులు దరించాలని కలెక్టర్ పెర్కొన్నారు. గ్రూప్స్ పరీక్ష నిర్వహణ అత్యంత పటిష్టంగా జరగాలని చిన్న తప్పుకు కూడ ఆస్కారం ఉండవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి ప్రశాంతంగా నిబందనల ప్రకారం పరీక్ష రాసేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పరీక్ష కేంద్రంలో పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పని సరిగా ఐడెంటిటి కార్డు ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రూప్ 4 పరీక్షకు 15 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రం గేటు మూసివేయాలని ఉదయం జరిగే పరీక్షకు 8 గంటల నుంచి 9.45 గంటల వరకు, మద్యాహ్నాం జరిగే పరీక్షకు 1 గంట నుంచి 2.15 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల గేట్‌లు మూసివేసిన తరువాత ఎవరిని లోపలికి అనుమతించడం ఉండదని తెలిపారు. గ్రూప్ 4 ప్రశ్నా పత్రాల కవర్‌ను ఉదయం 9.30 గంటలకు, మద్యాహ్నాం 2 గంటలకు చీఫ్ సూపరిండెంట్ సమక్షంలో ఒపెన్ చేయాలని పరీక్ష ప్రారంబానికి ముందే ఇన్విజిలేటర్లు ప్రతి అభ్యర్థి తమకు కేటాయించిన సీటులో కూర్చున్నారో లేదో చెక్ చేసుకోవాలని ప్రతి అభ్యర్థికి నిర్దేశించిన జవాబు పత్రం, ప్రశ్నాపత్రం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయం పూర్తి అయ్యేవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండేలా చూడలన్నారు. పరీక్షలు జరుగుతున్నంత సేపు విద్యుత్ అంతరాయం ఉండకుండ చర్యలు తీసుకోవాలని సెస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు తరలిస్తున్న సమయంలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిఓలు, చీఫ్ సూపరిండెంట్‌లు, లైజన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్ల మాయాజాలం

మొదటి పేజీ తురువాయి..



మండలంలో మూడపల్లి గ్రామంలో ఒక వ్యానులో 118 క్వింటాళ్ల ధాన్యాన్ని మర్రిపల్లిలో ఒక రైస్ మిల్లుకు తరలించారు. ఇందులో క్వింటాల్‌కు 10 కిలోల వరకు కోతలు విధించారు. రైస్ మిల్లర్లు సిండికేట్‌గా మారి తూకంలో కోతలు విధిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విధించిన తూకంకోతల్లో సింగిల్విండో హస్తం ఉందని మండలంలో ప్రచారం జరుగుతుంది. మండలంలో సనుగుల సింగిల్విండో పరిధిలో కూడా ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మూడపల్లి గ్రామానికి చెందిన చిలుక రమేష్, గోస్కుల దేవయ్య, రాజేశం, వట్టిమల్ల కిషన్, వట్టిమల్ల రవి, రాచర్ల మల్లయ్యలు మర్రిపల్లి రైస్‌మిల్లుకు చందుర్తి సింగిల్విండో ద్వారా ధాన్యాన్ని విక్రయించారు. ఒక్కో క్వింటాల్‌కు 10 కిలోల వరకు తరుగుతు పేరిటకోతలు విధించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమైనా చందుర్తి సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్‌ను ప్రభాత వార్త వివరణ కోరగా రైతులు విక్రయించిన ధాన్యంలో రైస్ మిల్లర్లు భారీగా కోతలు విధించిన మాట వాస్తవమే అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

## మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- మంత్రి కెటిఆర్‌కు ఎమ్మెల్యే దాసరి వినతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త** పెద్దపల్లి నియోజక వర్గంలోని రెండు మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 30 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌కు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విన్నవించారు. హైదరాబాద్‌లో మంత్రిని కలిసి పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం 25 కోట్ల రూపాయలు, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం 5 కోట్ల రూపాయలు మొత్తం 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కెటిఆర్ నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

## కంటి శాస్త్ర చికిత్సకు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక ఫాకో మిషన్

మొదటి పేజీ తురువాయి..

ఈ పరికరం ద్వారా కత్తిగాట్లు, పట్టీలు కట్టుకొని ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం లేకుండా చిన్న గాటుతో కంటిఆపరేషన్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారికి ఈ మిషన్ ద్వారా ఆపరేషన్ చేసేలా సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ప్రారంభ కార్యక్రమంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, శ్వేతామహంతి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఆసుపత్రులను ఆధునీకరించి బలోపేతం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కంటి ఆపరేషన్‌ను సులభతరం చేసేలా ఫాకో మిషన్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ అవసరమున్న వారికి వైద్య పరీక్షలను నిర్వహించి ఈ మిషన్ ద్వారా ఆపరేషన్లను నిర్వహించాలని, రెండుకళ్లకు వేరువేరుగా చికిత్సను అందించాల్సి ఉంటుందని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కళ్ల పరీక్షలను నిర్వహించి, అవసరమున్న వారికి కళ్లద్దాలను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఇతర వైద్యాధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో చివరగా కరీంనగర్ జిల్లాలో అందిస్తున్న సేవలను మంత్రి ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లతితాదేవి, హాస్పిటల్ సూపర్డెంట్ కృష్ణప్రసాద్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అదనపు ఆర్ఎం నవీన, డాక్టర్ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల్లో ఫీజులపై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఎలిగేడు,ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లాలోని జూల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోఆలని బిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు జనగామ నరేష్ బుధవారం జాయింట్ కలెక్టర్‌కు వినతి అందజేశారు. విద్యాసంస్థలో నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోని నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు షూలు, స్కూల్, డ్రెస్సు పాఠశాలల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అడ్మిషన్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని మధ్యతరగతి కుటుంబాలకు విద్య అందకుండా పోతుందని విచారణ చేసి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రములు పేర్కొన్నారు.



# మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

- బీజేపీ నాయకుల ఇంటింటా ప్రచారం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని వివరిస్తూ బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహాజన్ సంపర్కు అభియాన్‌లో భాగంగా బుధవారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల శాఖ బీజేపీ అధ్యక్షులు గంట అశోక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దూరి పర్శరాంగౌడ్, మండల కిషన్‌మోర్చ అధ్యక్షులు కోడె రమేష్, మండల బీజేవైఎం అధ్యక్షులు విఘ్నేష్‌గౌడ్, నాయకులు దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, బట్టు ప్రవీణ్, తొట్ల శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, వెంకన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలి

- కౌశిక్ రెడ్డి ఆగడాలు రోజు రోజుకు మితిమిరిపోతున్నాయి
- హుజురాబాద్ లో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే
- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార పార్టీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ఆయన వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ చేస్తున్న ఆగడాలకు నియోజకవర్గ ప్రజలు భయపడిపోతున్నారని, కౌశిక్ రెడ్డి అక్రమ దందాలకు తెరలేపి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు భయాందోళన మధ్య పనులు చేస్తున్నారని, అధికారులు మనసులు చంపుకుని విధి నిర్వహణ చేస్తున్నారని ఆయన అన్నారు. ఒక యూట్యూబ్ జర్నలిస్టు పై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఆ యూట్యూబ్ ఛానల్ పై దిగజారిపోయి పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఫిర్యాదు చేసినప్పుడే ఎమ్మెల్సీ పదవి యొక్క పరువు పోయిందని ఆయన అన్నారు. హుందాగా ఉండాల్సిన ఎమ్మెల్సీ ఆ పదవిని అడ్డం పెట్టుకుని దిగజారుడు పనులు చేస్తూ నోటికి ఇష్టం వచ్చినట్లు మహిళలను, దళితులను, మత్స్యకారులను కులం పేరుతో దూషిండచమే కాకుండా వారిపై దౌర్జన్యం చేయడం సిగ్గుచేటని ఇంత జరిగినాఇలాంటి వ్యక్తిని హుజురాబాద్ నియోజకవర్గంలో ఉంచి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయమని చెప్పిన సిఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ కు ఇతను చేసిన పనులు కనబడతలేవా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో తుపాకుల రాజ్యం రాజ్యమేలుతుందని, అవసరం



లేకుండా కొంత మందికి తుపాకుల లైసెన్సులు ఇప్పించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి వారికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో కర్ణాటకలో వచ్చిన ఫలితమే తెలంగాణలో వస్తుందని, ముఖ్యంగా నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని అన్నారు. కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో అడుగుపెడితే అడ్డుకుంటామని, అవసరమైతే భౌతిక దాడులకు దిగుతామని హెచ్చరించారు. ఇంత జరిగినా ఈటల రాజేందర్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం సారంగపాణి, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి సదానందం, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎండి. ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల రామకృష్ణ, ఎండి. సలీం, సుంకరి రమేష్, ఎగ్గని శ్రీనివాస్, ఇల్లందకుంట మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**చొప్పదండిప్రభాతవార్త** చొప్పదండి పట్టణానికి చెందిన తాళ్లపల్లి మోహన్ జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్లి అప్పుల బాదతో అక్కడే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా మృతుని కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించి ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయల నగదును అందించారు. ఈ మేరకు దుబాయ్ నుండి మృతదేహం చొప్పదండికి తెప్పించేందుకు దుబాయ్ ఎంబిసి తో మాట్లాడి మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన సర్పంచ్



**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు బుధవారం ప్రారంభించినట్లు సర్పంచ్ వడ్లూరి అనిత అదిమల్లు తెలిపారు. ఎమ్మెల్యే నిధులు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చెపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి, వార్డు మెంబర్లు బారాజు ముత్యంరెడ్డి, జుట్టవేణి అనసూయ, వడ్లూరి మహేందర్, వడ్లూరి సుగుణ, పోచమల్లు, వడ్లూరి నిరోషా, సదానందం వంగ శ్రీదర్, దెయ్యాల సుజాత అంజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇరాక్‌లో గోపాల్‌రావుపల్లె వాసి మృతి

- స్వగ్రామానికి చేరిన మృతదేహం

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లి గ్రామానికి చెందిన జనగామ పర్శరాములు అనే వ్యక్తి గత 54 రోజుల క్రితం ఇరాక్‌లో గుండెపోటుతో మృతిచెందగా బుధవారం మృతదేహం స్వగ్రామానికి చేరగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే నిరుపేద అయిన పర్శరాములు అప్పులు చేసి ఉపాధి నిమిత్తం ఇరాక్ వెళ్లాడు. ఈ క్రమంలో ఇరాక్‌లో పనిచేస్తూ గుండెపోటుతోమ ఋతిచెందగా పర్శరాము మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించడానికి మంత్రి కేటిఆర్ చొరవ తీసుకోగా బుధవారం రోజున మృతదేహం స్వగ్రామానికి వచ్చింది. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్ పర్శరాం అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద అయిన పర్శరాం కుటుంబాన్ని మంత్రి కేటిఆర్ ఆదుకునేలా చొరవ తీసుకుంటామని తెలిపారు.



## గోదావరిఖనిలో కలకలం రేపిన గుజరాత్ ఎటిఎస్ దాడులు


- తండ్రి, కూతురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ కేంద్రం గోదావరిఖని పట్టణంలో గుజరాత్ పోలీసులు జరిపిన దాడులు కలకలం లేపాయి. మంగళవారం జరిపిన ఈ దాడి ఒక్కసారిగా కోల్‌బెల్ట్ ఏరియాను వణికించింది. గుజరాత్ నుంచి వచ్చింది ఎటిఎస్ (ఆంటీ టెర్రిస్ట్ స్క్వాడ్). ఐసిస్ అనే ఒక అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయనే సమాచారంతో గోదావరిఖని శ్రీనగర్‌కు చెందిన ఇద్దరు సభ్యులు ఇక్కడ ఉన్నట్లు వారి దగ్గర ఉన్న పక్కా సమాచారంతో గుజరాత్ నుంచి ప్రత్యేక బలగాలు గోదావరిఖనికి వచ్చాయి. వారి వద్ద ఉన్న సమాచారం ప్రకారం జావేద్ (46) అనే వ్యక్తితోపాటు ఆయన కూతురు 18 సంవత్సరాల యువతీని కూడా ఎటిఎస్ బృందం అదుపులోకి తీసుకున్నారు. గోదావరిఖని పట్టణానికి చెందిన జబ్బార్ అనే సింగరేణి కార్మికుని కుమారుడు జావేద్, జావేద్ కూడా సాఫ్ట్ వేర్‌గా పని చేస్తున్నాడని, ఆయన హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సెంటర్‌లో సాఫ్ట్‌వేర్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న ఆయన బక్రీదు పండుగ కోసం గోదావరిఖనికి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా ఆయన కూతురు కూడా ఆ ఉగ్రవాద సంస్థ వారితో చాటింగ్ చేసిందని, ఆ సంస్థకు చెందిన వారితో సంబంధాల ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. ఎక్కడో ఉన్న ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయని గుజరాత్ రాష్ట్రంలోని ప్రత్యేక పోలీసులు ఇక్కడికి వచ్చి అరెస్ట్ చేయడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశం అయింది. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో ఎటిఎస్ బృందం రావడం కూడా చర్చనీయాంశం అయింది.

## సర్పంచ్‌తో ప్రాణ భయం

- చెంజర్లలో రైతు కుటుంబం మొర



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండలంలోని చెంజర్ల గ్రామ సర్పంచ్ బోళ్ల వేణుగోపాల్ ఓ రైతు దంపతులను, కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరిస్తున్నాడని, సర్పంచ్‌తో ప్రాణభయం ఉందని అదే గ్రామానికి చెందిన రైతు దంపతులు బోల్ల ఈశ్వరమ్మకొమురెల్లి బుధవారం తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చెంజర్ల గ్రామంలో సర్వే నంబర్ 436లో ఎకరం రెండు గుంటలు విస్తీర్ణం గల వ్యవసాయ పట్ట భూమి వారి పేరిట ఉందన్నారు. ఆ పట్టా భూమిలో నుండి అక్రమంగా గ్రామ సర్పంచ్ సుమారు 20ఫీట్లకు పైగా మొరం పోసి దారిని నిర్మిస్తున్నాడు. అలాగే మరోచోట ఇదే భూమిలో ఇల్లు నిర్మాణం చేపట్టడం కోసం ఓ యంత్రం సహాయంతో పునాది, కందకం తీసినాడు. దింతీ బాధిత రైతులు ఈశ్వరమ్మకొమురెల్లి, వారి కూతురు సునీతలపై అసభ్య పదజాలంతో ధూషించి దాడి చేశాడని బాధిత రైతులు గోడు వెల్లబోసుకున్నారు. అక్రమంగా మాభూమిలో దౌర్జన్యంగా దారి, ఇల్లు నిర్మించడమే కాకుండా అడ్డుచెప్పిన మాకుటంబ సభ్యులపై దాడిచేసి, కుటుంబ సభ్యులందరినీ చంపుతానని బెదిరించిన సర్పంచ్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. తమకు న్యాయం చేసి గ్రామ సర్పంచ్ అక్రమాలపై ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అడ్డుకట్ట వేసి బాధిత రైతులకు న్యాయం చేయాలని లేనియెడల చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

కోరుట్ల వార్త

# ఘనంగా పివి.నరసింహారావు జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ధ్రువతార, తెలుగు జాతి ఏకైక ప్రధాని పివి.నరసింహారావు జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ పివి.నరసింహారావు గొప్ప న్యాయవాదియని, భారతదేశాన్ని తొమ్మిదవ ప్రధానమంత్రిగా పనిచేశాడని, బహుభాషావేత్త అని, అత్యంత శక్తివంతమైన దేశ ప్రధానిగా పేరుపొందాడయన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో



విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్నారన్నారు. శాసనసభ్యునిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాల్లో కూడా ప్రవేశించి ప్రధాన మంత్రిగా పదవిని చేపట్టి, తెలుగు జాతికి వన్నె తెచ్చారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, కార్యదర్శులు తుపాకుల భాజన్న, మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శులు చెలిమెలి రంజిత్‌గుప్తా, ఎంబేరి సత్యనారాయణ, దండవేని వెంకట్, నాయకులు మహమ్మద్ జబ్బార్, చిలువేరి విజయ్, జాగిలం భాస్కర్, కనికారపు రవీందర్, మహమ్మద్ నసీర్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త**



దేశంలో బీజేపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు బీజేపీ అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్తు అవగాహన కల్పిస్తున్నామని బీజేపీ నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీ కలాల సాయిచంద్ అన్నారు. పట్టణంలోని 25వ వార్డులోని 168, 169బూత్‌లలో గడప గడపకు బీజేపీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అందిస్తున్న సుపరిపాలను ఇంటి ఇంటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు ఆకర్షితులై ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, కోరుట్లలో బీజేపీ జెండా ఎగురబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతర్ల నర్సయ్య, మరిపెల్లి నవీన్, అల్లె పవన్, సర్వర్, చిరుమల్ల అరుణ్, పాతర్ల మణిదీప్ , శివ, చిట్యాల మహేష్, ముత్యాల మణి, కొండూరి వంశీ, అమ్ము, ప్రేమ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ రాజశేఖర్‌రాజుకు సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఇటీవల సీఐలకు డీఎస్పీగా పదోన్నతులు కల్పించగా, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీఐగా పనిచేస్తున్న రాజశేఖర్‌రాజుకు డీఎస్పీగా ప్రమోషన్ పొందారు. కాగా ఆయనను కోరుట్లకు చెందిన మాస్టర్ మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అధినేత శివప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తూ జగిత్యాల జిల్లా స్పెషల్ క్రైమ్ బ్రాంచ్‌కి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేశారన్నారు. సీఐగా పనిచేసి ఎన్నో ప్రశంసలు, అవార్డులు, ప్రజల ఆశీస్సులు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిక్నికల్ టీం ఇంచార్జీ రక్షిత, అడ్మినిస్ట్రేషన్ హారిక, సన్నిహితులు క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ విధులకు ఆటంకం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని బసంతనగర్, జీడినగర్‌కు చెందిన సూర ఎల్లయ్య, ముత్యం రాము తన విధులకు ఆటంకం కలిగించారని పాలకుర్తి తహశీల్దార్ సునీత ఫిర్యాదు మేరకు బసంతనగర్ ఎస్ఐ ఎస్.వెంకటేష్ బుధవారం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 24వ తేదీన రాత్రి 8గంటల ప్రాంతంలో కన్నాల గ్రామ శివారులో అక్రమంగా మట్టిని తీస్తున్నారని అందిన సమాచారం మేరకు తహశీల్దార్ సునీత సంఘటన స్థలానికి వెళ్లారు. మట్టి తీస్తున్న సదరు వ్యక్తులను అనుమతి పత్రాలు చూపించాలని అడుగటంతో ఎలాంటి అనుమతి పత్రాలు చూపించలేదు. అంతేగాకుండా తహశీల్దార్ సునీత విధులకు ఆటంకం కలిగించడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేష్ పేర్కొన్నారు.

## ఘనంగా బీరన్న బోనాల పండుగ

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలోని తొలి ఏకాదశి ని పురస్కరించుకుని కురుమ కులస్తులకు కుల దైవమైన బీరప్ప దేవునికి యాటపోతులతో, ఒగ్గుడోలుతో ఊరేగింపుగా మహిళలు బీరప్ప దేవునికి ఇష్టమైన నైవేద్యం వండుకుని బోనంతో ఊరేగింపుగా వెళ్ళి బీరప్ప దేవున్ని నైవేద్యం పెట్టి కొబ్బరికాయలు కొట్టి దర్శించుకున్నారు. కోరుకున్న కోరికలు నేరవేరాలని కుల దైవమైన బీరప్ప దేవుడిని వేడుకున్నారు. పాడి పంటలతో సుఖసంతోషాలతో ప్రజలందరూ ఉండాలని ఆ దేవుని కోరుకున్నామని కులస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో నీల మొండయ్య, నీల ఎల్లయ్య, కొలుపుల సదానందం, మంత్రి రవి, నీల కుమారస్వామి, కంకల రమేష్, నీల శ్రీనివాస్, యారి రమేష్, నీల అశోక్, శ్రీకాంత్, కిరణ్, నరేష్, రాజేష్, సురేష్, కురుమ కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎం కార్పొరేట్‌కు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న ఐఆర్ అండ్ పిఎం కార్పొరేట్ జిఎం ఎ.కుమార్ రెడ్డికి సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా జిఎం ఎ.మనోహర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందనున్న ఐఆర్ అండ్ పిఎం కార్పొరేట్ జిఎం ఎ.కుమార్ రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ ఎ.కుమార్ రెడ్డి పర్సనల్ విభాగంలో వివిధ హోదాలలో సింగరేణి సంస్థకు సేవలు అందించారని, పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్ఇ పర్చేస్ చంద్ర రాజు, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మేనేజర్ ధనలక్ష్మి భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు తదితరులున్నారు.

## చెరువు మత్తడి డ్రిల్ వేసి ధ్వంసం చేసిన దుండగులు

**-- దుండగులపై చర్యలు తీసుకోవాలి**

**-- మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు**

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం శానగొండ గ్రామంలో ఊర చెరువు మత్తడిని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణా రావు సందర్శించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పునర్నిర్మాణం చేపట్టి, మత్తడిని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ... ఊరి చెరువు మత్తడిని డ్రిల్ వేసి ధ్వంసం చేసిన ఘటన దుర్మార్గమైన చర్య, చెరువును నమ్ముకుని సాగు చేసే ఆయకట్టు రైతులు మత్తడి ధ్వంసం చేయడంతో ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నీరు నిలిచే పరిస్థితి లేదు. ఆ చెరువును నమ్ముకుని సుమారు 1200 ఎకరాల్లో ఆయకట్టు సాగు చేస్తున్నారు. ఇప్పటికైనా ఊరి చెరువు మత్తడిని ధ్వంసం చేసిన దుండగులను అధికారులు కఠినంగా శిక్షించాలని ఈ ఘటనకు ఎమ్మెల్యే బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకుని, మత్తడి వెంటనే పునర్నిర్మాణం చేపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కోదాడి మనోహర్ రావు, రూప్ నారాయణ పేట సర్పంచ్ అంకం రమేష్, జీలకుంట ఎంపిటిసి రాగిరి రవీందర్ రెడ్డి, రజినీకాంత్, నీర్ల శ్రీనివాస్, పడాల రాజు, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, కోదాడి సంపత్ రావు, నాగపురి రవి, గౌతి రెడ్డి సమ్మిరెడ్డి, మెరుగు అశోక్, తీర్థాల వీరయ్య, గోపతి సదానందం, అరెల్లి సుమన్, జోగిలి రాజయ్య, పంజాల ఓదెలు, భాస్కర్ రెడ్డి, వంగ ఆనంద్, నాయకులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పివి నర్సింహ రావు జయంతి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహా రావు జయంతిని పురస్కరించుకొని పట్టణం లోని స్థానిక చౌరస్తా వద్ద కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పివి నర్సింహా రావు ప్రధానిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను స్థాపించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను విప్లవాత్మకమైన సంస్కరణలు చేసి కుంటుపడుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత పివికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, ధన్నాయక్ దామోదర్, వేగోళం అబ్బయ్య, దాదాసు రవి, రాయలింగం తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## గల్ఫ్ సమస్యలపై భోగ శ్రావణికి వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



గల్ఫ్ దేశాలకు దళిత బహుజనులు ఎక్కువగా వలస వెళుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారిపట్ల వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నదని బిజెపి నాయకురాలు,జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ భోగ శ్రావణి అన్నారు.గల్ఫ్ జెఎసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల బుధవారం భోగ శ్రావణిని కలిసి గల్ఫ్ కార్మికుల సమస్యల గురించి వినతిపత్రం సమర్పించారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో మంగళవారం ఉదయం 8.30 గంటలకు విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది.కరెంటు స్థంభం నుండి వైరు తెగి భూమిపై పడి ఉండడంతో అదే గ్రామంలోని అల్లంల రాయమల్లుకు చెందిన గేదే మేత మేస్తూ అటువైపుగా వెళ్లి ప్రమాదవశాత్తు వైరుకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది.సుమారుగా 65 వేలు విలువ గల గేదే మృతి చెందడంతో బాధితుడు బోరున విలపిస్తూ ప్రభుత్వం తరపున తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను వేడుకున్నాడు.

## జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

### పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జిల్లాలో ఇన్స్పెక్టర్లుగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు డిఎస్పీలుగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రాజు,శ్రీనివాస్‌లు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌ను కలువగా పదోన్నతి పొందిన అధికారులను అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు.పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.

## జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా తాజ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యాక్షునిగా మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తాజుద్దీన్‌ను నియమించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం తాజ్‌ను సన్మానించారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథనా నడిపించేందుకు కృషి చేయాలని తాజుద్దీన్‌కు సూచించిన ఎమ్మెల్యే.వారి వెంట ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఆనంద్‌రావు,వొళ్లం మల్లేషం,రాజ్‌కుమార్,జహంగీర్ ఉన్నారు.

# స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో అందరూ భాగస్వాములు కావాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం, పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటేనే గ్రామాలు,అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి అన్నారు.జగిత్యాల రూరల్ మండలంలో బుధవారం చల్‌గల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం విషయంలో గానీ,పచ్చదనం విషయంలో గానీ ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని,గ్రామ పంచాయతీ తరపున తడిచెత్త,పొడిచెత్త సేకరణ చేసి కంపోస్టు ఎరువులు తయారు చేయాలని,ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఇందుకోసం మహిళా సంఘాలు కృషి చేయాలని,ప్రతి మహిళా సంఘ సభ్యు రాలు నిర్మించు కునే విధంగా గ్రామ ఐక్య సంఘాలు విఓఏలు కృషి చేయాలని,ఇంకా ప్రస్తుతం ఓటరు నమోదు కార్యక్రమం జరుగు తున్నందున 18 సంవత్సరాలు నిండిన, నిండబోతున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అందుకోసం అంగన్వాడీ టీచర్ల వద్ద ఫామ్-16 ద్వారా నమోదు చేసుకోవాలని అలాగే వికలాంగులు అయితే ఫామ్-8 ద్వారా నమోదు చేసుకోవాలని,ఇప్పుడు సీజినల్ వాధ్యులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు పరిశుభ్రత పట్ల ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సర్పంచ్ ఎల్ల గంగానర్సు రాజన్న,ఉప సర్పంచ్ నాలువాల పద్మ తిరుపతి, సెర్ప్ ఎపియం వి.గంగాధర్, ఇజిఎస్ ఏపిఓ గంగలక్ష్మణ్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,సిసి పి.గంగారాం, వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు,విఓఏలు ఆశావర్కర్లు, మహిళ గ్రామ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారంకు మంత్రి హరీష్‌రావు హామీ

### జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

పెన్షనర్ల సమస్యల పరిష్కారంకు ఆర్థిక మంత్రి హరీష్‌రావు తమ తెలంగాణ పెన్షనర్స్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసిన రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.బుధవారం మంత్రి హరీష్‌రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు.రాష్ట్రంలో దాదాపు 3 లక్షల మంది పెన్షనర్లకు,9 లక్షల మంది కుటుంబ పెన్షనర్లకు ప్రయోజనం కల్పించేలా పిఆర్సీని ఏర్పాటు చేయాలని,గత పిఆర్సీ సిఫార్సు మేరకు ఆరోగ్య ట్రస్ట్‌ను నెలకొల్పాలని,వెల్‌నెస్ సెంటర్లు లేని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదురహిత వైద్య సేవలు అందించాలని,నెల నెలా మొదటి తేదినే పెన్షన్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలని,ఇంకా రావాల్సిన డిఏలు రెండు సైతం విడుదల చేయాలని, ప్రత్యేక ప్రోత్సాహకం మంజూరు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వచ్చేనెల ఒకటి నుంచి మధ్యంతర భృతి ఇవ్వాలని కోరా మన్నారు. వీలయి నంత త్వరలో సమస్యల పరిష్కారంకు హామీ ఇచ్చారని తెలిపారు.గత పిఆర్సీ సిఫార్సు మేరకు పెన్షనర్ల అంత్యక్రియల ఖర్చులు రూ.20 వేలు నుంచి రూ.30 వేలకు పెంచినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీతరావు,కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్,కోశాధికారి శ్రావణ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాములు, కరీంనగర్,జగిత్యాల జిల్లాల అధ్యక్షులు కేశవరెడ్డి, హరి అశోక్‌కుమార్,జిల్లాల కార్యదర్శులు లింగయ్య, బొల్లం విజయ్,గౌరిశెట్టి విశ్వనాథం, పిసి హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, బి.కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా తాజ్


*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యాక్షునిగా మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తాజుద్దీన్‌ను నియమించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం తాజ్‌ను సన్మానించారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథనా నడిపించేందుకు కృషి చేయాలని తాజుద్దీన్‌కు సూచించిన ఎమ్మెల్యే.వారి వెంట ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఆనంద్‌రావు,వొళ్లం మల్లేషం,రాజ్‌కుమార్,జహంగీర్ ఉన్నారు.

## పాలకుర్తి తహశీల్దార్‌గా ఉమా శంకర్

*పాలకుర్తి, ప్రభాతవార్త.*



పాలకుర్తి తహశీల్దార్‌గా బుధవారం ఉమా శంకర్ బాధ్య తలను స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన జెరిపోతుల సునీత బదిలీ కావడంతో ఉమా శంకర్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది బాధ్యతలను స్వీకరించిన ఉమాశంకర్‌కు అభినందనలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సాయిని సత్యనారాయణ

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకోగా, అధ్యక్షుడిగా సాయిని సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అయ్యోరి తిరుపతి,కోశాధికారిగా సిరుప రాజన్న, ఉపాధ్యాక్షులుగా జక్కు దేవేంధర్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సాయిని సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్ర మాలు చేపట్టే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా,స్థానిక బాధ్యులు కోదండరాం, మధుసూధనారెడ్డి,గట్టు రాజయ్య,భీమనాతి అశోక్,ఇందారపు రామకృష్ణ, జక్కు రవీంధర్,పిన్న శ్రీనివాస్,సంగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*

పట్టణంలోని నాల్గవ వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర వంజర సేవా సంఘం డైరెక్టర్ బొమ్మల శంకర్ బుక్స్, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ మేరకు బొమ్మల శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇట్టి స్కూల్ విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వంజర సేవా సంఘం డైరెక్టర్ బొమ్మల శంకర్, నల్ల వెంకటేశ్వర్లు, బి.శంకర్, లక్ష్మీపతి, లక్ష్మీనారాయణ, హెచ్ఎం లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివి సేవలు చిరస్మరణీయం

### -కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని పివి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం తెలిపారు. బుధవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ మాజీ ప్రధాని, తెలంగాణ బిడ్డ పివి నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ పివి బహుబాషా కోవిదుడని, దేశంలో భూ సంస్కరణలకు, ఆర్థిక సంస్కరణలకు అద్యుడని, పివి గొప్ప మేధావి అని ఎందరో నాయకులకు దార్శనికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముఖీమ్, సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు షకీల్, బొడ్ల ఆనంద్, ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి చైతన్య, రమేష్, పడాల నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బక్రీద్ పండుగను పురష్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావ్‌పేటలోని ఈద్గా వద్ద మసీదు ఆవరణలో ఆవు నుండి వెలువడే వేస్టేజ్‌ను వేయడానికి పారిశుద్ధ్య కార్మికులు తవ్విన గుంతలను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆవు నుండి వెలువడే వేస్టేజ్‌ను గుంతలో వేయాలని, డంపింగ్ యార్డులో గుంతలు తవ్వి వేస్టేజ్‌ను గుంతలలో పూడ్చివేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వెస్టేజ్‌ను ట్రాక్టర్ల ద్వారా తరలించి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజిబ్, మతిన్, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామాన్ని మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బండలింగాపూర్ గ్రామం నూతన మండల కేంద్రంగా ఏర్పాటు కానున్న తరుణంలో మేడిపల్లి(ప) గ్రామంను యథావిధిగా మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని కోరుతూ గ్రామస్థుల సౌకర్యార్థం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు మేడిపల్లి సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ బి.రత్నాకర్‌రావులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గతంలో మేడిపల్లి గ్రామం ఇబ్రహీంపట్నం మండలంలో కొనసాగేదని, ఇబ్రహీంపట్నంకు వెళ్ళడానికి రవాణా సౌకర్యం 10కిలోమీటర్ల దూరం ఉన్నందున గ్రామస్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారాని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జిల్లాలు, మండలాలు, గ్రామాల పునర్విభజనలో మేడిపల్లి గ్రామంను 1 కిలో మీటరు దూరంలో ఉన్న మెట్‌పల్లి మండలంలో కలిపారాని తెలిపారు. కాగా బండలింగాపూర్ కొత్త మండల కేంద్రంగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మేడిపల్లి గ్రామాన్ని బండలింగాపూర్ మండలంలో ప్రభుత్వం చేర్చడం జరిగిందని తెలిపారు. ఇట్టి బండలింగాపూర్ గ్రామానికి వెళ్ళడానికి రవాణా సౌకర్యం సరిగా లేదని ప్రజలకు, సామాన్యులకు చాలా ఇబ్బందిగా ఉంటుందని మేడిపల్లికి బండలింగాపూర్ మధ్య దూరం 3 కిలోమీటర్ల మేర దూరం ఉందని మేడిపల్లి గ్రామస్థుల సౌకర్యార్థం మెట్‌పల్లి మండలంలోనే మేడిపల్లి గ్రామాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## జీవితం విరక్తి చెంది ఓ మహిళ ఆత్మహాత్య

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తల్లి దండ్రులు మృతి చెందడంతో జీవితంపై విరక్తి చెంది మానసిక వేదనతో ఓ మహిళ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహాత్యకు పాల్పడిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రం లో బుధవారం చోటు చేసు కుంది. వివరాల్కోకి వెళితే...మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆకుతోట గంగామణి(38)సం.లు అనే మహిళకు పది సం.ల క్రితం వివాహాం కాగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో విడాకులు తీసుకోని తల్లిదండ్రుల వద్దే ఉంటున్నది. కాగా గత సంవత్సర కాలంలో గంగామణి తల్లిదండ్రులు ఇద్దరు ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె ఇంకా మానసిక వేదనకు గుర్రై జీవితంపై విరక్తి చెంది మల్లాపూర్ నుండి వడ్డేర కాలనీ వెళ్ళే దారి పక్కన గల వ్యవసాయ బావిలో గురువారం ఉదయం సమయంలో దూకి ఆత్మహాత్యకు చేసుకుంది. మృతురాలి అన్న ఆకుతోట చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రధాని మోడీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :




మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని విట్టంపేట గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఇంటిఇంటికి వెళ్ళి కేంద్రంలో ప్రధాని మోడి అందించిన సుపరిపాలనను సంక్షేమ పథకాలను వివరిస్తూ కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డిలు బుధవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, మరిచిన హామీను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి ఆధికారంలో తేవాలని ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల రాజేంధర్, బూత్ అధ్యక్షుడు సుంకెట రాజగంగారాం, విడిసి చైర్మెన్ తిగుర్ల రాములు, బూత్ ప్రధాన కార్యదర్శులు తోకల రాకేష్, పాక భార్గవ్, సీనియర్ నాయకులు ఎర్ర రాజేంధర్, చిక్యాల దామోధర్, దామ శ్రావణ్,భూక్య దేవిలాల్, జాగర్ల సతీస్, ఆరెల విష్ణు, గాజుల నరేష్, శంకర్, సాక గంగాధర్, చిగుర్ల శ్రీకాంత్, దువ్వాక వంశీ, ఆకుల వంశీ, జోగినిపల్లి గణేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడిపై కంది విత్తనాల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామంలో పప్పు దినుసుల పంటలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు కంది విత్తనాలు, చిరు సంచులు సబ్సిడి పైన రైతులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దీపిక మాట్లాడుతూ కంది పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్దతులు, చీడపీడల నివారణ చర్యలపైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల మహేష్, నరేష్, ఎంఈఒ, రైతులు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

## కువైట్‌లో గుండెపోటుతో వెల్లుల్ల వాసి మృతి

### -స్వగ్రామం చేరిన మృతదేహం



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన దగ్గుల నర్సయ్య(57) కువైట్‌లో గుండెపోటుతో మృతి చెందగా...బుధవారం ఆయన మృతదేహం స్వగ్రామానికి చేరుకోగా...అంత్యక్రియలు నిర్వహించారు. కాగా నర్సయ్య గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి నిమిత్తం విదేశాలకు వెళుతూ..వస్తున్నాడు. డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సయ్యకు ఆదివారం గుండెపోటు రాగా మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నాడు.

## విద్యార్థులకు పుస్తకాలు, బెడ్ షీట్స్ పంపిణీ చేసిన జడ్పిటిసి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లలో ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందని జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బిసి సంక్షేమ వసతి గృహంలో 54 మంది విద్యార్థులకు బెడ్ షీట్స్, కార్పెట్లు, పుస్తకాలు, తదితర విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ చదువులు చదివి మంచి ప్రయోజకులు కావాలని, ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో పరిష్కారం చేస్తానని తెలిపారు. ఇక్కడ హాస్టల వార్డెన్ గుగ్లావత్ బన్సి నాయక్, ప్రధానోపాధ్యాయుడు అనిత, అనిల ౯, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ చిట్యాల లక్ష్మణ్, ముద్దం శరత్‌గౌడ్, నాయకులు ముత్యాల నరేష్, సార శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వర్‌రావుపేట గ్రామాన్ని మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని ఆర్డీఒకు వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బండ లింగాపూర్ గ్రామం నూతన మండల కేంద్రంగా ఏర్పాటు కానున్న తరుణంలో రాజేశ్వ ర్‌రావు పేట గ్రామాన్ని మెట్‌పల్లి మండలం లోనే కొనసా గించాలని కోరుతూ గ్రామ స్థులు మెట్‌పల్లి ఆర్డీఒకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రాజేశ్వర్‌రావుపేట గ్రామాన్ని బండలింగాపూర్ నూతన మండలంలో విలీనం చేసినట్లుగా వచ్చిన వార్తలను ఖండిస్తూ బండలింగాపూర్ వద్దు-మెట్‌పల్లియే ముద్దు అంటూ రాజేశ్వర్‌రావుపేట గ్రామాన్ని ఇంతకు ముందులా మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని, రాజేశ్వర్‌రావుపేట గ్రామానికి అన్ని రకాల సౌకర్యాలు కల్గిన మెట్‌పల్లియే మండలంగా ఉంచాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# బడికి పోయేందుకు బస్సు సౌకర్యం కల్పించండి..!

**-బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు**

**-గంటల పాటు రోడ్డు పై బైఠాయింపు**

**-మోడల్ పాఠశాలకు వెళ్లెందుకు ఇబ్బందులు**

**-సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు వేడుకోలు**



కోనరావుపేట,ప్రభాతవార్త

మోడల్ పాఠశాలకు చదువుకునేందుకు వెళ్లెందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో, తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థులు రోడ్డెక్కారు. బుధవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన విద్యార్థులు బడికి వెళ్లెందుకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ రోడ్డు పై బైఠాయించి, తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్న మండల కేంద్రం లో ఉన్న మోడల్ పాఠశా లలకు చ దువుకు నేందుకు వెళ్లెందుకు ఆర్టీసీ బస్సు లేకపో వడం, ఉన్న సమయానికి రాకపోవడంతో నిత్యం ఇబ్బందులకు గురిఅవుతున్నామని అన్నారు. పలుమార్లు పాలకులు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. అందుకే తమ సమస్యను తామే పరిష్కార మార్గం కోసం రోడ్డు పై బైఠాయించి, నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వేములవాడ డిపో మేనేజన్ స్పందించి, మోడల్ పాఠశాల సమయానికి బస్సు తమ గ్రామానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోరారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ మంజూర్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో ఉపాధి హామీ పనులపై బుధవారం సర్పంచ్ ఎండి.మంజూర్ ఆద్వర్యంలో సామాజిక తనిఖి చేసి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో డిఆర్‌పి రమేష్ పాల్గొని నవంబర్ 2020 నుండి మార్చ్ 2023 వరకు సంబందించి ఉపాధి హామీ పథకం కింద జరిగిన 31 లక్షల పనులను ఆడిటింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమల, ఉపసర్పంచ్ ఓదెలు, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, అంగన్‌వాడి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని బేగంపేట ఎంపీటీసి మారగోని కరుణ కుమారస్వామి గౌడ్ గారి అమ్మమ్మ వేముల కిష్టమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించిన లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్. ఈ సంధర్భంగా వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సిసిఎల్ మంజూరు చేయలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి మూల్యకణ కేంద్రం ఏర్పాటు చేసినందుకు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతురి మహేందర్ రెడ్డి టిపిటిఎఫ్ బృందం హర్షం వ్యక్తం చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 23నుండి 26వరకు 4 రోజుల పాటు జిల్లాలో మొదటి సరిగా స్పాట్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదివారం రోజున ఉపాద్యాయిలు పాల్గొని విధులు నిర్వహించిన వారికి ప్రత్యమ్నాయముగా పరిహార సాధారణ సెలువు మంజూరు చేయాలని డిఈవో రమేకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుమాల రఘునాథ్ రెడ్డి అజయ్ తదితరులు పాల్గొన్నారు .

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రాజాపూర్ గ్రామ నివాసి సాక్షి టీవి జర్నలిస్టు తాత రాజ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ కరీంనగర్ లోని కియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి బాధితున్ని పరామర్శించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పి వారు త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండమని కోరారు. అదేవిధంగా రామయ్యపల్లె గ్రామానికి చెందిన బావు వెంకటమ్మ ఇటీవలె మరనించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, బావు ఓదెలు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా వారు త్వరగా కోలుకోవాలని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట ఎంపీపీ ఆరెల్ళి దేవక్క కొమురయ్య గౌడ్, బావు కత్తెరసాల, బావు చిన్న సది, బావు రవి, ఓదెలు పాల్గొన్నారు.

## అర్‌విఎం రాజీవ్ విద్యా మిషన్ ఆర్డర్ వస్త్రాన్ని టెండర్ వేయడం అన్యాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



అర్‌విఎం రాజీవ్ విద్యా మిషన్ ఆర్డర్ వస్త్రాన్ని టెండర్ వేయడం అన్యాయం అని సిఐటియు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సిరిసిల్లలో పవర్‌లూం కార్మికులకు ఉపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు స్థానిక సంస్థల రెసిడెన్షియల్ పాఠశాలలో, మోడల్ స్కూల్స్, కేజిబివిలు, వివిధ రకాల విద్యా సంస్థల చదువుకుంటున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ అందించడం కోసం అవసరమైన క్లాత్ అర్‌విఎం ద్వారా అర్డర్‌లను అందించడం జరిగిందన్నారు. సిరిసిల్ల కార్మికులకు ఉపాధి అవకాశలు ఉన్నాయని అన్నారు. 2023,24 సంవత్సరం సంబంధించిన అర్డర్‌లను టెండర్ వేయడం జరిగిందన్నారు. దినివల్ల సిరిసిల్లలో కార్మికులకు ఉపాధి దూరమవుతుందని అన్నారు. మంత్రి కేటిఆర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. వస్త్ర ఆర్డర్ టెండర్ రద్దు చేయించి యధావిధిగా సిరిసిల్లో ఉపాధి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, నక్క దేవదాస్, గుండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యా సంస్థల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు రిజర్వేషన్లు కల్పించాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



విద్యా సంస్థల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గల్ఫ్ కార్మికు కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకు దెరువు కోసం ఉన్న ఊరును, కన్న తల్లిని వదిలి వెళ్లిన వలస కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రైతు బీమా, రైతు బంధు పథకాలను అందజేశాయలని కోరారు. వలస కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్‌లతో



కూడిన సమగ్రమైనా సాంఘిక భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం తమ సానుకూలమైనా సమస్యలను వెంటనే పరిష్కరించి, గల్ఫ్ కార్మికులకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగూరి సమ్మయ్య, ప్రశాంత్, ఆకుల నాగరాజులు ఉన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్ అందిస్తాం

### -డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

కోనరావుపేట,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండ్ అందజేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మొదట పార్టీ జెండాను ఎగురవేసి, గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే తమ బతుకులు మారుతయానే ఆశపడ్డా తెలంగాణ వాసులు భంగపడ్డారని అన్నారు. అందుకే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలు అభివృద్ధి సాధిస్తాయని ఎదురు చూస్తున్నారని అన్నారు. రైతులకు ఏకాలంలో రూ.2 లక్షల రుణామాఫీ చేస్తామన్నారు. అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి, నిరుద్యోగంను తరిమి కొడుతామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సొంత భూమిలో డబుల్ బెడ్‌రూం నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా చీదరవేణి ప్రభాకర్, ఉపాధ్యాక్షులుగా అలిపిరి ఆనందం, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షమీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు ఎల్లయ్య, ప్రభాకర్‌రెడ్డి, నాగేష్, నవీన్, అనిల్, కిషన్, కరీం, దేవరాజు, నారాయణలు ఉన్నారు.

# జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఖరారు

**- వివిధ విభాగాల రుణాలకు లక్ష్యాల కేటాయింపు**

**- ఈ సంవత్సరం రూ.5147.62 కోట్లతో వార్షిక ప్రణాళిక విడుదల**

**- వ్యవసాయ,వ్యవసాయేతర,పరిశ్రమలకు పెద్దపీట**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లీడ్ బ్యాంక్ అధికారులు,స్థానిక సంస్థల అదపు కలెక్టర్ మంద మకరంద్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. వ్యవసాయ, వ్యవసాయేతర, విద్య, గృహ, సూక్ష్మ, చిన్న, మద్య, తరహా పరిశ్రమలకు రుణాలు కేటాయిస్తూ ఈ ఏడాది వార్షిక ప్రణాళిక లక్ష్యం 5147.62 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు.పంట రుణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూ.3698.91 కోట్లు,టర్మ్ రుణాలు రూ.834.72,వ్యవసాయ మౌలిక సదుపాయాలు రూ.139.82 కోట్లు,వ్యవసాయ అనుబంధ రంగాలపై రూ.333.85 కోట్లు,వ్యాపార రంగాలకు రూ.1086.87 కోట్లు,ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.162.40 కోట్లు,అప్రధాన్యత రంగాల రుణాలను రూ.199.44 కోట్లుగా కేటాయించారు.

**వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత...** జగిత్యాల జిల్లాలో అధికంగా వ్యవసాయ రంగం పైనే ఆధారపడి జీవిస్తుండటంతో ఆ రంగంపైనే ఏటా పంట రుణాలు పెంచుతున్నారు.పంట పెట్టుబడులు ఏడాది కేడాది పెరుగుతుండటంతో రైతులు రెన్యూవల్ చేసుకునే వారికి ఇబ్బంది కలగకుండా పంటలపై రుణాలు అందజేస్తున్నట్లు బ్యాంకు అధికారులు చెబుతున్నారు.అదే విధంగా దీర్ఘకాలికంగా పెట్టుబడి రుణాల్లో హార్టికల్చర్ కింద పండ్ల తోటలకు,ల్యాండ్ లెవలింగ్‌కు,పౌల్ట్రీ,చేపల పెంపకం తదితర వాటికి బ్యాంకుల రుణాలు అందిస్తుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల మేరకు వ్యవసాయ అనుబంధ కింద ప్రైవేటు మార్కెట్ యార్డులు,కోల్డ్ స్టేరేజిలు,గోదాముల నిర్మాణాలకు అర్హులైన వారికి మంజూరు చేస్తామని రైతులు ముందుకు రావాలని బ్యాంకర్లు కోరుతున్నారు.

# సదువు సారెడు.. బలపాలు దోసేడు

**- ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు కానరాని కోడిగుడ్లు**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** విధ్యాసంస్థలు మొదలై 15రోజులు గడుస్తుండడంతో మొన్నటి వరకు వేసవి తాపానికి మనుషులతో పాటు పశుపక్షాదులు తల్లడిల్లిపోయాయి. గత వారం రోజుల క్రితం రాష్ట్రంలో ఋతు పవనాలు ప్రవేశించడం. అక్కడక్కడ వర్షాలు చిదురు మొదురుగా డల్లులు పడడంతో ఒక్కసారిగా వాతవారణం చల్లబడిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్లు అంతంత మాత్రంగా ఉండడం ప్రభుత్వ గురుకుల, రెసిడెన్షియల్, కస్తుర్బా, మైనార్టీ విద్యాసంస్థలలో సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ప్రైవేట్ విధ్యాసంస్థల్లో ఆ పాఠశాల యాజమాన్యాలు వారం రోజులుగా పలక, బలపం మొదలుకుని పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లు, పాఠశాల నోట్ బుక్కులు, టై, బెల్టులు అన్ని పాఠశాలల్లోనే వారికి ఇష్టమొచ్చిన ధరలకు యాజమాన్యాలు తెగనమ్ముకుంటున్న వారిని ప్రశ్నించే నాథుడే కరువైయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో కూరగాయాలు, పప్పులతో పాటు ప్రతి సోమ, బుధ, శుక్రవారాలలో విధ్యార్థులకు మెను ప్రకారంగా కోడిగుడ్లు ప్రతి విధ్యార్థికి వారానికి మూడు సార్లు ఇవ్వవల్సి ఉంది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చోట్ల కోడిగుడ్ల ధరలు ఆకాశాన్ని అంటడంతో భోజనాలు అండిపెట్టే ఎజెన్సీల వారు కోడిగుడ్లకు 6రూపాయలు చెల్లించలేమంటూ ఇప్పటికి వందలాది పాఠశాలల్లో ఈరోజు వరకు మెనులో కోడిగుడ్లు అందించలేదు. మొన్నటి వరకు 4 రూపాయల నుండి 5 రూపాయలు లభించే కోడిగుడ్లు ఒక్కసారిగా 6రూపాయలు కావడం పాఠశాలకు విధ్యార్థులు అంతమాత్రం హాజరు కావడంతో మధ్యాహ్నం భోజనంలో విధ్యార్థులకు ఈరోజు వరకు కోడిగుడ్లు పెట్టని పాఠశాలలు కొకొల్లలు. ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు పాఠశాల డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలు అందించవల్సి ఉంది. ఇప్పటి వరకు ప్రైవేట్ విధ్యాసంస్థల్లో యూకేజి నుండి ఐదోవ తరగతి వరకు, ఆరోవ తరగతి నుండి పదోవ తరగతి వరకు ప్రైవేట్ విధ్యాసంస్థలు వేలాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో విధ్యార్థుల సదువు సారెడుగా.. బలపాలు దోసెడుతో ముందుకు సాగుతుంది.

# ప్రభుత్వ పథకాలతోనే బీఆర్ఎస్‌లో చేరిక : ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన దొబ్బల వెంకటేష్, బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎస్‌కే.వాజిద్‌లతో పాటూ అన్వర్, సంజయ్, రాజేశం, పవన్, చింటు, రమేష్, విజయ్, నరహరి, ముఖేష్, మనోజ్, ఉదయ్, అజయ్, భువన్, ప్రణయ్, మాదవ్, ఫాహద్, హాఖిల్‌లు బీజేపీ నుండి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు మరే రాష్ట్రంలో లేవని, పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలకు చేసింది లేమి లేదని, ఎన్నికలు రాగానే నియోజకవర్గానికి వచ్చి తమకు ప్రజల్లో తిరగడం సిగ్గు చేటన్నారు. అనంతరం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన చిట్యాల మౌనికసుదర్శన్‌కు మంజూరైన సీయం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన టిఆర్ఎస్,బిజెపికి చెందిన కార్యకర్తలు బుధవారం శివపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహంలో గౌరవెల్లి ప్రసాదరావు,నీచనేని వంశీధర్‌రావు,దుర్గం మల్లేష్,పూదరి లక్ష్మణ్,గిస లచ్చయ్య,మేడి శ్రీనివాస్,సతీష్,రెడ్ల రమేష్,చితికింద రాజయ్య,అక్కపెల్లి ఓదెలులతో పాటు 8 మంది కార్యకర్తలు మహిళలు మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా చింతకుంట మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అరాచక పాలన సహించలేక నియోజకవర్గం లో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్‌రెడ్డి, దుగ్యాల సంతోష్‌రావు, అర్చనపెల్లి వెంకటేశ్వరరావు, రంగు శ్రీనివాస్‌గౌడ్, అమ్ముల శ్రీనివాస్, వ ఙ ్మ ల ఓదెలు, ముధుసూధన్‌రెడ్డి, అచ్యుతరావు, అనిల్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రాజన్న హుండీ ఆదాయం కోటి 54 లక్షలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి హుండీ ఆదాయం కోటి 54 లక్షల సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 20 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా ఒక కోటి 54 లక్షలు, 26 వేల 225 రూపాయలు, బంగారం 402 గ్రాముల 500 మి.గ్రాములు, వెండి 13 కిలోల 100 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.

# ఈటెల కుటుంబం ఓ డ్రామాకంపనీ

**- ఈటలకు రాజకీయ బిక్ష పెట్టిందే సీఎం కేసీఆర్**

**- మీ డ్రామాలను ప్రజలు నమ్మరు - సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్**

**- జడ్పీచైర్ పర్సన్ విజయ**

**మానకొండూర్, ప్రభాతవార్త :** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సతీమణి జమునారెడ్డి తన భర్త రాజేందర్‌ను హత్య చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆమె చేసిన ఆరోపణలపై సుడాచైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ తీవ్రంగా ఖండించారు. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలో సుడా క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జివి.రామకృష్ణారావు, కనుమల్ల విజయ మాట్లాడుతూ ఈటల రాజేందర్‌కు రాజకీయ బిక్ష పెట్టిందే ముఖ్యమంత్రి కేసీఆర్ అని విషయం మర్చిపోవద్దని సూచించారు. ఈటల రాజేందర్‌ను హత్య చేయాల్సిన అవసరం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలను కాపాడే వ్యక్తిత్వం తప్ప హత్య చేసే గుణం లేదని ఆయన బోలో శంకరుడని కొనియాడారు. గతంలో ఈటల రాజేందర్‌ను ఓ నేరచరిత్ర కలిగిన ఓ ముఠా నాయకుడు నయీమ్ బారినుండి రాజేందర్ ప్రాణాలను కాపాడిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని గుర్తుచేశారు. బీజేపీ పార్టీలో అలాగే హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల్లో ఆదరణ తగ్గడంతో అభద్రతకు గురై మతిభ్రమించి ఈటల రాజేందర్ దంపతులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీజేపీలో ఈటల ఏకాకి అయిపోయాడన్నారు. ఆలయాలు, దళితుల భూములను ఈటల రాజేందర్ దౌర్జన్యంగా చేసిన అక్రమంగా చేసిన కబ్జాలు ధరణి పోర్టల్‌తో అవినీతి బట్టబయలు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రద్దుచేయాలని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమునరెడ్డి తన భర్త రాజేందర్‌పై హత్య చేసేందుకు 20కోట్ల రూపాయలు సుపారిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చాడని, తన భర్తను చంపుతానని బెదిరించి డాటా కాల్ ను బట్టబయలు చేసి ఆధారాలతో పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఈటల జమునరెడ్డి చిన్న కులం, పెద్దకులాలు అంటూ ప్రజల్లో కుల వివక్షత పేరుతో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈటల రాజేందర్ అక్రమ ఆస్తులు కాపాడుకునేందుకే బీజేపీ పార్టీలోకి వెళ్లారని అన్నారు. 2003లో ఈటల రాజేందర్‌ను రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిందే ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన లేకుంటే ఈటల రాజేందర్ బ్రతికేందో ప్రజలకు తెలిసేది కాదన్నారు. ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మరని రాబోయే రోజుల్లో ఈటల రాజేందర్‌కు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటల రాజేందర్ సతీమణి జమునరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, జడ్పీటీసీ శేఖర్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, కొండయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు శాతరాజు యాదగిరి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పార్నంది కిషన్, సుడా డైరెక్టర్ చిగిరి శోభ, మండల నాయకులు బొల్లం శ్రీనివాస్, రఘు, సురేష్ పాల్గొన్నారు.



# తమిళనాడు బీజేపీ శ్రేణులకు స్వాగతం పలికిన స్వాగతం పలికిన కరీంనగర్ జిల్లా బీజేపీ

- బూత్ స్థాయిని మరింత పటిష్టం చేసే లక్ష్యంతోనే కార్యక్రమాలు
- బీజేపీ పోలింగ్ బూత్‌ని తిరుగులేని శక్తిగా తీర్చడమే లక్ష్యం
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్‌లో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్ సే మస్బూత్ కార్యక్రమంలో పాల్గొని వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల స్వల్ప కాలిక విస్తారకులకు కాజీపేట రైల్వేస్టేషన్‌లో ఆయా జిల్లాల పరిధిలోని బీజేపీ రాష్ట్ర జిల్లా నాయకులు కలిసి స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ బూత్ పరిశీలన కోసం వచ్చిన తమిళనాడు బీజేపీ శ్రేణులను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీజేపీ పోలింగ్ బూత్‌ను మరింత పటిష్ట పరిచయడానికి జాతీయ నాయకత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా లోగడ అనేక కార్యక్రమాలను నిర్వహించి, వాస్తవ స్థితిగతులను తెలుసుకుందన్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల స్వల్ప విస్తారకులు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ పరిధిలో పర్యటిస్తారని, బూత్ బలోపేతంపై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని సూచించడం జరిగిందని, ఆ దిశగానే బూత్ కమిటీ బాధ్యులు సమాజ సేవలో రాణించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా పోలింగ్ బూత్ బలోపేతం లక్ష్యంగా బీజేపీ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. తమిళనాడు బీజేపీ శ్రేణులు స్వల్ప విస్తారకులు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలో ప్రతి గ్రామంలో ప్రతి పోలింగ్ బూత్‌లో పర్యటిస్తారని చెప్పారు. జిల్లా బీజేపీ శ్రేణులంతా స్వల్ప విస్తారకులకు తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం తమిళనాడు నుండి వచ్చిన స్వల్ప విస్తారకులు తమకు కేటాయించిన మండలానికి, ఆయా బీజేపీ మండల అధ్యక్షులతో బయలుదేరి వెళ్లారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2023తో బిఆర్ఎస్ పార్టీ ఎక్స్పైరీ డేట్ అయిపోతుంది

- 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది - పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పీఠభూమి ప్రాంతమైన ఈ హుస్నాబాద్ నియోజకవర్గంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. వీలైనంత తొందరలో టన్నెల్ నిర్మాణంతో సహా పనులు పూర్తి చేయాలని ప్రణాళిక ఉండేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ ప్రాంతానికి వచ్చి ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయని నేను కుర్చీ వేసుకొని కూర్చొని ప్రాజెక్టు కట్టిస్తానని చెప్పి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ప్రాంత సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రిని ప్రశ్నించిన రైతుల పట్ల ఏ విధంగా విసుక్కున్నాడో అందరికీ తెలుసున్నారు. ఈ ప్రాంతాన్ని దత్తత తీసుకుంటామన్న వాళ్లు, ఈ ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కట్టిస్తామని చెప్పిన వాళ్లు ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి బాధ్యులు కాదా అని కాంగ్రెస్ పార్టీ పక్షనా ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఒకపక్క నీళ్ల పండుగ, మరొక పక్క దశాబ్ది ఉత్సవాలు చేస్తున్న ప్రభుత్వం దశాబ్ద కాలం గడిచినా ఈ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోతుందని ఈ ప్రాంతరైతాంగం పక్షాన ప్రశ్నిస్తున్నాము అన్నారు. కొండమ్మ, మల్లన్న సాగర్, రంగ నాయక్ సాగర్ ప్రాజెక్టలను పూర్తి చేసిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఎందుకు చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తిస్తుందని అన్నారు. ఈ సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్స్పైరీ డేట్ అయిపోతుందని, 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని అన్నారు. ప్రాజెక్టు పనితీరు ప్రగతిపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నా దున్నపోతపై వాన పడ్డట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. నేను ఎంపీగా ఉండి మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్, ఆర్డిఓ కార్యాలయాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు వినోద్‌కుమార్ పదవి లేక ప్రజల మధ్య ఉండే బాధ్యత లేక ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్‌గా ఉండి, ఐదు సంవత్సరాలు ఎంపీగా ఇప్పుడు ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌గా ఉండి గడిచిన తొమ్మిదేళ్లలో ఈ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో నిరూపించాలని సవాల్ విసురుతున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసిన ఒక సింగిల్ వర్డ్ మంచి పని చెప్పండన్నారు. అవకాశం ఉన్న ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని వ్యక్తి వినోద్‌కుమార్ అని అన్నారు. చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై ఆరోపణలు చేసిన వినోద్‌కుమారన ఛతీస్‌గఢ్ వెళ్లి వాస్తవాలు తెలుసుకుందాం రమ్మని అంటే పత్తా లేకుండా పోయాడు. కేటీఆర్, వినోద్ కుమార్ ఛత్తీస్‌గఢ్‌విషయంలో మాటకు కట్టుబడిన వారైతే మీరు తీసుకువెళ్లండి, లేదా మాతో రండి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాడానికి మేము సిద్ధం అన్నారు. 2014 నుంచి నేటి వరకు టిఆర్ఎస్ నేటి వరకు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమిటని, హరీష్‌రావు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లుగా చూపించడానికి సిద్ధం అన్నారు. గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని ముఖ్యమంత్రితో ఏనాడూ చర్చించని వినోద్‌కుమార్, బాధ్యత లేకుండా వాడు వీడు అని మాట్లాడాతడాని అన్నారు. బలవంతంగా ఈ ప్రాంతాన్ని సిద్దిపేటలో కలిపారని, రాజకీయాలలో కాంట్రాక్టులలో పలుకుబడి మీదే, ఎన్నికలలో పెత్తనం మీదే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు వస్తారా లేక ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి ఈ ప్రాంతానికి న్యాయం చేస్తారా సమాధానం చెప్పాలని బహిరంగ సవాల్ విసిరారు.

# కంటి ఆసుపత్రికి నూతన పరికరం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** గంగుల కమలాకర్, మంత్రి కంటి ఆసుపత్రికి కొన్న నూతన పరికరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ పరికరం వల్ల గ్లకోమా రోగులకు పరీక్షల కొరకు ఉపయోగిస్తారు. మన్త్రిరి ఆసుపత్రి మెుత్తం కలియతిరిగి జరుగుతున్న పలు కార్యక్రమాలను చూసి అభినందించారు. చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ.. కట్రాక్ట ఆపరేషన్లు కాకుండా రెటిన, గ్లకోమా, మెల్లకన్ను సేవలను ఉపయోగించు కోవాలని, గ్రామాల్లో నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వించ్డానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్ వైస్ చైర్మన్ డాక్టర్ మురళి ధర్‌రావు, కొల అన్నారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. నగర మేయర్ సునీల్‌రావు, చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని
# పివి నరసింహారావు జయంతి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీవీ నరసింహారావు చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. అపర చాణ్యకుడు, ఆర్థిక సంస్కరణల కర్త పివి నరసింహారావు అని, బుధవారం ఆయన జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని, పీవీ నరసింహారావు ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. టీపీసీసీ ఎస్సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌నాయక్, నాయకులు రవీందర్‌రెడ్డి, బొబ్బిలి విక్టర్, హుస్సేన్, విద్యాసాగర్, ఇన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగుల సతీష్, రమేష్, లింగమూర్తి, కుంభాల రాజకుమార్, నాగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వాతవారణాన్ని తలపించిన
# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ హౌజ్ ఎలక్షన్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నికలు కీలకంగా వ్యవహరిస్తాయని, అభివృద్ధికి చేయూతనిస్తుందని, ఎన్నికల ద్వారానే సమర్థ పాలన కొనసాగుతుందని, ప్రజలకు కావాల్సిన వనరులు అత్యధికంగా అందజేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఎన్నికల ప్రోటోకాల్‌ను పాటిస్తూ ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ హౌజ్ ఎలక్షన్స్ నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికై, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్‌లకు ఎన్నికలు, ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం కొనసాగిందని చెప్పారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధృవ, లక్ష్య విభాగాలకు బాలబాలికలకు వేరువేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుపతూ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికై, శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికై ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రారంభానికి ముందు డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులకు ఎన్నికల విశిష్టత, ఓటు హక్కు నిర్వర్తించే తీరు స్పష్టంగా తెలియజేశారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధృవ, లక్ష్య విద్యార్థులు నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను రూపొందించి ప్రదర్శించి సభికులను అహుతలను చేశారు. సుమారు 250 మంది ఔత్సాహికులు వారి ఉత్సహాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గొని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్తించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన ఓటు - విలువైన హక్కు, ఓటు వేయకపోతే కోల్పోతాం - మన హక్కు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా జగన్నాథ రధయాత్ర

- పాల్గొన్న మంత్రి గంగుల, మేయర్ సునీల్



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ బుధవారం తెలంగాణ చౌక్‌లో ఇస్కాన్, ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ రధయాత్ర వైభవంగా జరిగింది. వందలాది మంది రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు నిర్వాహఖ సంస్థల బాధ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.

# నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం అందిచని ప్రభుత్వం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూంను కూడా ప్రభుత్వం అందించలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అన్నారు. వేములవాడ నియోజకవర్గం సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇస్తామని ముఖ్యమంత్రి నుండి మొదలుకొని ఎమ్మెల్యే వరకు అందరూ ప్రకటించుకోవడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి కూడా అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు 9 ఏళ్ల పాలనలో వేములవాడ నియోజకవర్గంలో ఏ ఒక్క ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం అందించిన పాపాన పోలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి డబుల్ బెడ్‌రూంలకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరి చేయించుకోకపోవడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమన్నారు. తెట్టెకుంటలో డబుల్ బెడ్‌రూం కొరకు స్లాబ్ పోసి పూర్తి కాకపోవడంతో కూలిపోయే దశకు చేరుకున్నాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఆశలు చూపి ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం అలవాటుగా మారిందన్నారు. ఈ వైఖరి ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూలై 5 నుండి ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని వేములవాడ ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి ధర్నాకు వేములవాడ నియోజకవర్గంలోని డబుల్ బెడ్‌రూం రానివారు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లారెడ్డి, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

తంగళపల్లి, ప్రభాతవార్త :



11వ విడత రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు తంగళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్కు గేటు వద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ యూత్ నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రతిష్ఠాత్మకంగా రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి రైతులకు మేలుకు కృషిచేస్తుందన్నారు. సంవత్సరానికి ఎకరాకు రైతుకు పదివేల రూపాయల పంట పెట్టుబడి సాయం అందిస్తున్న గొప్ప ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇంత గొప్ప పథకం లేదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రైతు సెల్ మండల ఉపాధ్యక్షుడు కొక్కిరాల ఆగంరావు, సీనియర్ నాయకుడు శాగ దేవేందర్, ఇమ్మనేని అమర్‌రావు, పయ్యావుల వినయ్, చెన్నమనేని రాజేశ్వరరావు, శ్రవణ్, ఎండీ బాషుమియా, షాదుల్లా, భూమయ్య, రవి, మల్లేశం, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిపెడ్ ఈవెంట్స్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని సత్కరించిన పీటీలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



ఎస్ఆర్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో గత నాలుగు నెలల నుండి కోచింగ్ తీసుకొని మంచి నైపుణ్యత సంపాదించుకొని ఇటీవల జరిగిన బిపెడ్ ఈవెంట్స్‌లో తెలంగాణలోనే 27వ ర్యాంకు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన రగుడు గ్రామానికి చెందిన విద్యార్థి మేక ప్రదీప్‌ను వాలీబాల్ ఫ్రెండ్స్, పీటీలు సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియం రాజీవ్ నగర్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతిభ ఉన్న విద్యార్థులను ఇంకా తయారు చేస్తామని పేర్కొన్నారు. మా దగ్గర మంచి కోచింగ్ తీసుకొని బిపెడ్‌లో ప్రదీప్ రాణించడం అభినందనీయమన్నారు. పోలీసు జాబ్ కొట్టాలనే వారికి కూడా మంచి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో పిల్లలను చేర్పిస్తే మంచి నైపుణ్యత, దేహదారుఢ్యం, ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీటీలు, వాలీబాల్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో బిజెపి ఇంటింటి ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు మల్యాల గ్రామంలోని బూత్ అధ్యక్షులు బూత్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన గురించి, కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోకోజీ సతీష్, పత్తిపాక శ్రీనివాస్, రాజు, పాటి సుధాకర్, శంకర్, మధు, అశోక్, రమేష్, నాగరాజు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి

## - అనాథలైన అన్నా చెల్లెకు ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో కిరాయి ఇంట్లో ఉంటూ కుటుంబంలో పెద్ద దిక్కులు అయిన తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు అన్నా చెల్లెకు ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి బుధవారం ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందించి తన మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అనాథలుగా మారిన అన్నా చెల్లెలు బత్తిని సాయికుమార్, గాయత్రిలకు అండగా ఉండి సాయం అందిస్తామన్నారు. అనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ అనాథలుగా మారిన ఇద్దరు పిల్లల విషయాన్ని మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్‌రూం మంజూరయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, వార్డు మెంబర్ రెడ్డి పర్శరాములు, మ్యాన నాగరాజు, జొగ్గేగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :

బహుభాషా కోవిదుడు, సంస్కరణల రథసారథి, తొలి తెలుగు ప్రధానమంత్రి పివి నరసింహారావు 102వ జయంతి వేడుకలను చందుర్తి



ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాలి, నిరంతర అధ్యయనశీలి, సంస్కరణ రథసారథి దక్షిణ భారతదేశ తొలి తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అని కొనియాడారు. పదవుల కోసం పాకులాడకుండా సమున్నత వ్యక్తిత్వంతో జీవించిన రాజనీతిజ్ఞుడు అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వేగు చుక్కగా మహోత్తర శక్తిగా భారతావని ఎదగడానికి నిరంతర సంస్కరణలతో జీవం పోసిన ధీశాలి పీవీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, భూజ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఎస్పీని ఘనంగా సన్మానించిన రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం

వేములవాడ, ప్రభాతవార్త :

ఎస్పీగా పదోన్నతి పొంది మొదటిసారిగా రాజన్నను దర్శించుకున్న



కరీంనగర్ అడిషనల్ డిసిపి జి.చంద్ర మోహన్‌ను రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల చంద్రశేఖర్, సిరిగిరి శ్రీరాములు పాల్గొని చంద్రమోహన్‌కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బిజెపి నేతలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతాప రామకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మంత్రి కేటిఆర్ సహకారంతో మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి జడ్పీ నిధులు ఐదు లక్షల రూపాయలతో జడ్పీటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మంజుల మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ సహకారంతో మండల వ్యాప్తంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

# పివి పేరుతో మంథని జిల్లా చేయకపోవటం విచారకరం

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు తిరుపతి**

మంథని - ప్రభాతవార్త



ప్రపంచ దేశాల మన్ననలను అందుకున్న దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు పేరుతో మంథనిని జిల్లా కేంద్రం చేయకపోవటం అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యమే కారణమని బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి అన్నారు. బుధవారం పివి నరసింహారావు 102 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక పెట్రోల్ బంక్ వద్ద పివి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పివి నరసింహారావు మంథని నియోజకవర్గం నుండి 1957 నుండి 1978 వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న పివి నరసింహారావు అనంతరం దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్రపోషించటంతో పాటు దేశ ప్రధానిగా అందరి మన్ననలను అందుకున్నారని ఆయన అన్నారు. దేశానికి ఆర్థిక సంస్కరణల పితామహునిగా పివికి పేరుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత చిన్న జిల్లాలను ఏర్పాటు చేసే సమయంలో మంథనిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయకపోవటం విచారకరమన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయటంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు స్పందించక పోవటంతోనే మంథని జిల్లా కేంద్రం కాలేకపోయిందన్నారు. పివి నరసింహారావు ఆశయాలను అమలు చేసేది కేవలం బిజెపి పార్టీయే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ కార్యదర్శి సబ్బని సంతోష్, ముత్తారం ఇంఛార్జీ పోతరవేన క్రాంతికుమార్, నాయకులు రాపర్తి సంతోష్, ఎడ్ల సదాశివ్, కాసిపేట మల్లేశ్, కాసర్ల సూర్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమం

**- ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గోదావరిఖని పోచమ్మ మైదానంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయబోతున్నామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ ప్రజలు భూమి, పెళ్లి, సంస్థ తదితర రిజిస్ట్రేషన్ల కోసం పెద్దపల్లికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, ఎంతో వ్యయ ప్రయాసాలతో అవస్థలు పడేవారని అన్నారు. అది గమనించిన తాను రామగుండం నియోజక వర్గ ప్రజలకు రిజిస్ట్రేషన్ [illegible] అందుబాటులో తేవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. బుధవారం రాష్ట్ర ల్యాండ్, రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌ను కలిసి రామగుండం మున్సిపల్ ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనుమతులు కోరామని, అందుకు మిట్టల్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఆ ఆదేశాలు స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు అందుతాయని, త్వరలోనే



మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో సబ్ రిజిస్ట్రార్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు బొడ్డు రవీందర్, తోడేటి శంకర్ గౌడ్, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్ ఉన్నారు.

## తాత అయిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తాత అయ్యారు. ఆయన కుమారుడు కోరుకంటి మణిదీప్ స్నేహిత దంపతులకు బుధవారం ఆడబిడ్డ పుట్టింది. గత ఎన్నికల సమయంలో చందర్ సతీమణి విజయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. తన కుమారుడు కోరుకంటి మణిదీప్ స్నేహిత దంపతులకు పుట్టిన ఆడబిడ్డ తన మనువరాలు రూపంలో విజయమ్మ వచ్చిందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేస్తూ, ఆ బిడ్డ పట్టుకొని మురిసిపోయారు.

## మంథనిలో ఘనంగా పివి జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలను బుధవారం మంథనిలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పెట్రోల్‌బంక్ వద్ద ఉన్న పివి విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివి నరసింహారావు మంథని నియోజకవర్గానికి, రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## 30న మచ్చుపేటలో పౌర హక్కు దినోత్సవ కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 30న మచ్చుపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

## చికిత్స పొందుతున్న బాధితురాలికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని జిల్లలపల్లి గ్రామానికి చెందిన చొప్పరి సంధ్య పురుగుల మందు సేవించి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, బుధవారం కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. పురుగుల మందు సేవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చులకై ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ పక్వాడా

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు పరిసరాల పరిశుభ్రత అనే కార్యక్రమం సింగరేణి ఏరియాలో జరుగుతుంది. గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు, ఇతర మెడికల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. ఆసుపత్రి ఆవరణలో చెత్తా చెదారాన్ని



తొలగించారు. అనంత రం పరిసరాల పరిశుభ్రతపై మాట్లాడారు. కార్యక్రమంలో ఆసుపత్రి టిబిజికెఎస్ పిట్ సెక్రటరీ యాదవ రెడ్డి, కుసుమ కుమార్, ఆఫీస్ సూపరిం టెండెంట్ మురళీ, క్లర్క్ శేషగిరి రావు తదితరులున్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చల్లా

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి సంతోష్ ఇటీవల మృతిచెందగా బుధవారం మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ కుటుంబానికి చల్లా నారాయణరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య, నాయకులు కుమార్‌యాదవ్, కిరణ్‌గౌడ్, ఓదెలు, కుమార్, శ్రావణ్, రిషి, రజనికాంత్, సమ్మయ్య, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పివి ఆశయ సాధనకోసం నిరంతరం కృషి

మంథని - ప్రభాతవార్త



భారతమాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు దేశాన్ని అనేక రంగాల్లో ముందుకు తీసుకెళ్లారని ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం పివి నరసింహారావు జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గమునకు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా పనిచేసిన పివి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని తరువాత కేం ద్ర మంత్రిగా ప్రధానమం త్రిగా ఏఐసిసి అధ్యక్షునిగా ఉన్నారని వారు అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో అనేక సంస్కరణలు తీసుకవచ్చారని వారు పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు ఆర్థిక మాధ్యంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత పివికి దక్కుతుందన్నారు. బహుబాషా కోవిదునిగా పేరు గాంచిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో చైర్మన్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంతని సత్యం, జనగామ నర్సింగరావు, ఆర్ల నాగరాజు, బూడిద శంకర్, రాం రాజశేఖర్, దొరగొర్ల శ్రీనివాస్, పెంటరి రాజు, మంథని శ్రీనివాస్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఉరగొండ గణేష్, అట్టెం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**రైతులను కులాల పేరుతో రాజకీయం చేస్తున్న ఎమ్మెల్యే**
**విద్యారంగ సమస్యలపై ఎబివిపి విద్యార్థులు పోరాటం చేస్తే ఎమ్మెల్యే ఖండించడం సిగ్గుచేటు**
**ధాన్యం కొనుగోలులో రైస్‌మిల్లర్ల దోపిడితో రైతులు నష్టాలు**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి పేర్కొన్నారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి తన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బిసిలపై కపట ప్రేమ చూపించి ముసలి కన్నీరు కార్చారని అదే విధంగా ఎమ్మెల్యే బిసిల గురించి మాట్లాడడం సిగ్గుచేటు బిసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కారని దానికి నిదర్శనం బిసి రిజర్వేషన్ ప్రకారం కేటాయించిన రూరల్ ఎంపిపి,మున్సిపల్ చైర్మన్ పదవిలోనూ ఓసిలకు కట్టబెట్టి ఈరోజు బిసిలను అణగద్రొక్కి పరిపాలన కొనసాగిస్తూ నియంతల వ్యవహరిస్తున్నాడని అన్నారు.అదేవిధంగా ముదిరాజ్ గంగపుత్రుల అభివృద్ధి గురించి మాట్లాడడం సిగ్గుచేటని మీ పార్టీ యొక్క ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజులను అవమానపరిచినప్పుడు మీరు కనీసం ఖండించలేదని మీకు ముదిరాజుల గురించి గంగపుత్రుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు,కేంద్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన కింద మత్స్యశాఖ కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఫిష్‌పాండ్స్,టు వీలర్,ఫోర్ వీలర్లను సబ్సిడీపై నిధులు కేటాయిస్తే వాటిని పేరు మార్చి మీరు పబ్బం గడుపుతున్నారని,తెలంగాణ రాష్ట్రం వచ్చాక గౌడ కార్మికులు తమ బతుకులు బాగుపడుతాయని ఆర్థికంగా బలపడాలని భావిస్తే ఈరోజు కేవలం మధ్యమాదారిత ప్రభుత్వ నడుపుతూ అడ్డగోలు వైన్స్ బార్లకు పర్మిషన్లు ఇచ్చి వాడవడనా బెల్ట్ షాపులు పెట్టి గౌడ్ అన్నలను ఆర్థికంగా దెబ్బతీస్తుంటే ప్రభుత్వం కనీసం నియంత్ర చర్యలు చేపట్టడం లేదు,గౌడన్నలకు నీరా కేఫ్ ఒక అబుతాకల్పన రాష్ట్రంలో ఎన్ని నీరా కెఫ్లు ఏర్పాటు చేశారు?ఎంతమంది గౌడన్నలు మీ నీరా కేఫ్‌లో అమ్ముతూ లబ్ది పొందారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అన్నారు.ఏబివిపి విద్యారణ్య సమస్యల పైన బందుకు పిలుపునిస్తే దాన్ని విమర్శించడం నిజంగా సిగ్గుచేటు తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజ్‌లీజ్ వసూలు చేస్తుంటే నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువైనయని ఈరోజు ఎన్ని గురుకులాలు సొంత భవనాలు కలిగి ఉన్నాయని పాఠశాలలో కనీసం మరుగుదొడ్లు నీటి వసతి లేదు అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం బిసి బంధు పేరిట 136 బిసి కులాలు ఉంటే కేవలం 14 కులాలచే చేర్చి,15 రోజుల్లోనే ధరఖాస్తు చేసుకోవాలని అనేక కండిషన్లు పెట్టి లబ్ది పొందకుండా బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు.పెద్ద సార్ ఇచ్చినటువంటి దేశం ఆశ్చర్యపోయే వార్త రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు.దీని ద్వారా అతని వైఖరి ప్రజలు అ ం ర్థ ం చేసుకోవాలి.తెలంగాణ ప్రజలు మీ యొక్క అవినీతి కుటుంట నియంత పాలనపై విసిగి ఉన్నారని,రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో మిమ్మల్ని పాతాళంలో బొందపెట్టి మిమ్మల్ని ఇంటికి సాగనంపుతారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి బీర్‌పూర్ మండలం ఇంచార్జ్ పడాల తిరుపతి,సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్,జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ ఉపాధ్యాక్షులు మడిశెట్టి మల్లేషం,బిజెవైఎం సారంగాపూర్ మండల అధ్యక్షులు దిటీ వెంకటేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క జీవన్,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజం,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 10లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేత

**- 399 రూపాయలకే పోస్టాపీస్‌లో ప్రమాద భీమా పథకం లభ్యం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన గూడూరు స్వామిరెడ్డి కుటుంబానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రమాద భీమా పథకంలో భాగంగా 10లక్షల రూపాయల భీమా సొమ్మును బుధవారం రోజున గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మృతుడి కుటుంబ సభ్యులైన నామినీకి అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో అన్ని వర్గాల వారికి అనువైన పథకాలు అందుబాటులో ఉన్నాయని, కేవలం 399 రూపాయలకే 10లక్షల ప్రమాద భీమా అందించే పథకాలు సిద్ధంగా ఉన్నాయని, ఇందులో భాగంగానే స్వామిరెడ్డి 399 రూపాయలు చెల్లించి ప్రమాద భీమా పథకంలో చేరడం వలన ప్రమాద భీమా సొమ్ము అందించడం జరిగిందని అన్నారు. పోస్టాపీస్‌లో డిజిటల్, ఆన్‌లైన్ సేవలు, సేవింగ్స్ ఖాతాతో ఏటీఎం కార్డులు కూడా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీచు లీల-సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ బుద్ధార్థి మహేందర్, పోస్టల్ అధికారులు నాగిరెడ్డి, రాజేష్, వీరేందర్, రాజు, సాగర్, బీపీఎం బెజ్జంకి రవీందర్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోండి

**- నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. ఆయన మాట్లాడుతూ..... ఇటీవల ఆరో తరగతి ప్రవేశం కొరకు నవోదయ విద్యాలయ సంస్థ నోటిఫికేషన్ విడుదల చేయగా జమ్మికుంట పరిసర ప్రాంతాలలో ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులు 2012 మే 31 నుండి 2014 మే 31 లోగా జన్మించి ఉండాలని, దరఖాస్తులు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు 2024 జనవరి 20న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. ఐదవ తరగతి చదువుతున్న అర్హత గల విద్యార్థులు మీ ప్రాంతంలో ఉన్నటువంటి ఇంటర్నెట్, మీ సేవ సెంటర్‌లోకి వెళ్ళి నవోదయ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రాంతాలలో చదువుతున్నటువంటి విద్యార్థిలకు 75 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఇందులో 33 శాతం బాలికలకు రిజర్వేషన్ ద్వారా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని నిరుపేదలందరూ కూడా సద్వినియోగం చేసుకుని మీ పిల్లలకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ జ్ఞాన సమాజ నిర్మాణం కోసం నాణ్యమైన విద్య పై నవోదయ విద్యాలయాల్లో చదివించాలని, అర్హత పొందిన విద్యార్థులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో, నాణ్యమైన భోజనం పాటు విశాలమైన పాఠశాల ప్రాంగణం, నోట్ బుక్స్, టెక్ట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, పిఈటి డ్రెస్‌లు షూస్ అన్ని ఉచితంగా ఆ విద్యాలయాల సంస్థ కల్పిస్తుందని విజ్ఞప్తి చేశారు.

# సరళీ కృత ఆర్థిక సంస్కరణలకు గొప్ప రాజనీతిజ్ఞుడు మాజీ ప్రధాని పివి

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** సరళీ కృత ఆర్థిక సంస్కరణలకు గొప్ప రాజనీతిజ్ఞుడు మాజీ ప్రధాని పివి నర్సింహా రావు అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహా రావు జయంతిని కమాన్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా పివి నర్సింహా రావు చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బహుబాషా కోవిదుడని పివి నర్సింహా రావు అని, దేశాన్ని ఆర్థిక సంస్కరణలో అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడు అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ భూంపల్లిరాజయ్య, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి.అఫ స్ర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్, నియోజక వర్గ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి పెండ్యాల రాజు, చొప్పరి తిరుపతి, బొజ్జ సతీష్, నగునూరి నర్సయ్య, చిప్పకుర్తి కనకయ్య, చాట్ల రాయమల్లు, యూసుఫ్, లల్లూ, చింతపండు మధు, ఎండి.రహీం, రాధా తదితరులున్నారు.



# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోనాల పండుగ




**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్‌బజార్‌లో గల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోనాల పండుగ,గోరింటాకు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు,వేషదారణ పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంధర్‌రెడ్డి,ప్రిన్సిపల్ జ్యోతి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రేచపల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జగిత్యాల ఆర్డీవో మాధురి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆర్డీవో మాధురి పరిశీలించారు.అనంతరం ఆర్డీవో మాధురి మాట్లాడుతూ వికలాంగుల లిస్టు తయారు చేయాలని వారిని వీల్‌చైర్,మీద తీసుకురావడానికి రాంప్‌లు ఉన్నాయా లేదా పరిశీలించారు.బూత్ లెవెల్ ఆఫీసర్‌లకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీంధర్,సర్పంచ్ జయ లక్ష్మారెడ్డి,గిర్ధావరి,కృష్ణ,బిఎల్వోలు తదితరులు ఉన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గోరింటాకు వేడుకలు



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాడమాసం సందర్భంగా బుధవారం పాఠశాలలోని మొత్తం విద్యార్థినులకు గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ మన భారతదేశ సంప్రదాయమైన ఈ ఆషాడమాసంలో గోరింటాకు చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్, జూలై మాసంలో వచేనచ వాతావరణ మార్పులకు మానవ శరీరంలో వచ్చే మార్పులకు సమతుల్యంగా ఉంచడానికి, క్రిమికీటకాల నుండి రక్షణ పొందడానికి ఈ గోరింటాకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హాకీంపేట మేడ్చల్ జిల్లా రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ రీజినల్ స్కూల్ అదిలాబాద్ పాఠశాలల్లో నాలుగవ తరగతి,ఐదవ తరగతిలో 2023,2024 విద్యా సంవత్సరం నకు గాను,ప్రవేశాల కొరకు జూలపల్లి మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) జూలపల్లి లో 4.07.2023 మంగళవారం రోజు ఉదయం 10.00 నుండి సెలక్షన్ నిర్వహించబడును అని,నాలుగవ తరగతిలో అడ్మిషన్ కొరకు 1.09.2014 నుండి 31.08.2015 మధ్య పుట్టిన వారై ఉండి 2022,2023 లో మూడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఐదవతరగతిలో ప్రవేశం కొరకు 1.09.2013 నుండి 31.08.2014 మధ్య పుట్టిన వారై ఉండి 2022 లో నాలుగవ తరగతి ఉత్తీర్ ఉండాలి అని జూలపల్లి మండల విద్యాధికారి వి.కవిత తెలిపారు.

# జూలపల్లి టూ పెద్దపల్లి డబుల్ రోడ్డు మంజూరు

## - ఎమ్మెల్యే దాసరి విన్నపంతో సిఎం ఆదేశాలు

## - రూ.19.80కోట్ల నిధులు విడుదల

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దశాబ్దాల కల నెరవేరింది. పెద్దపల్లి నియోజక వర్గంలోని జూలపల్లి నుంచి పెద్దపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు అయ్యింది. డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 19.80 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. పెద్దపల్లి ఎమ్మెల్యేయ దాసరి మనోహర్ రెడ్డి జూలపల్లి నుంచి పెద్దపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికెసిఆర్‌కు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సిఎం కెసిఆర్ నిధుల విడుదల కోసం ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆదేశాలతో నిధులు విడుదల చేసినట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. డబుల్ రోడ్డు కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నియోజక వర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే దాసరి కృతజ్ఞతలు తెలిపారు.




నిధులు విడుదల చేసినందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పాల్గొన్నారు.

# దేవాలయ భూములను దోచుకున్న ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలి

## - ఎండో మెంట్ భూములకు రైతు బంధు పొందుతున్న దాసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం కాసులపల్లి శ్రీ రంగ నాయక దేవస్థానం భూములను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అక్రమంగా దోచుకొని రైతు బంధును పొందుతున్నాడని రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్ ఆరోపించారు. బుధవారం శ్రీ రంగనాయక స్వామి దేవాలయ భూములను రాష్ట్ర దేవాలయాల పరిరక్షణ శఖాఖ అధ్యక్షుడు చీకటి రాజుతోకలిసి పరిశీలించిన అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ అండదండలతో వదేళ్లుగా దేవాలయ భూములను అనుభవిస్తూ, తన పేరును పట్టా చేయించుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 27 ఎకరాల భూమిని తన కుటుంబ సభ్యులపేరున పట్టా చేయించుకొని, మిగతా భూమిని పేద రైతుల పేరున ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి కార్యాలయంలో పైరవీలు చేస్తున్నారని



మండిపడ్డారు. తన ఎన్నికల అఫిడవిట్లో తప్పుడు లెక్కలు చూపించి ఎమ్మెల్యేగా గెలుపొందిన మనోహర్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హోదాలో ఇప్పటి వరకు పొందిన లబ్ధిని తిరిగి రాబట్టాలని సూచించారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచకుండా అడ్డుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.మధు

యైటింక్లయిన్‌కాలని, ప్రభాతవార్త:

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచకుండా రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.మధు ఆరోపించారు. యైటింక్లయిన్‌కాలనీలోని సిఐటియు కార్యాలయంలో సంఘం ఆర్జీ 2 ఏరియా జనరల్ బాడీ సమావేశం డివిజన్ అధ్యక్షులు ఎ.భూమయ్య అధ్యక్షతన మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత సంవత్సరన్నర కాలంగా కనీస వేతనాల జీవోను సవరించచకుండా తత్సారం చేస్తుందని, పైగా 175 రూపాయలు ఫ్లోర్ లెవల్ మినిమం వేజెస్ ప్రకటించి, కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. 2013 నుంచి అమలు కావాల్సిన కోల్ ఇండియా వేతనాలను సింగరేణిలో అమలు చేయించడంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగా రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగా కనీస వేతనాల జీవోలను సవరించకుండా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ద్రోహం చేస్తుందని అన్నారు. 2021 జూన్‌లో జీవో నెంబర్ 22ను విడుదల చేసినప్పటికీ దానిని నేటి వరకు గెజిట్‌లో ప్రకటించలేదని, ఫలితంగా సింగరేణి యాజమాన్యం దాన్ని అమలు చేయడం లేదని అన్నారు. వేతనాల పెరుగదల కోసం బిజెపి, బిఆర్ఎస్ నాయకులను, ప్రజాప్రతినిధులను నిలదీయాలని, వారిని నిలదీస్తేనే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరుగుతాయని, దాని కోసం పోరుబాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సిహెచ్.ఓదెలు, ఎ.రాములు, సమ్మయ్య, కె.రాజేష్, ఆర్.వేణు, లక్ష్మణ్, కవిత, రాజకుమారి తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

గోదావరిఖని, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ గోదావరిఖని శతాబ్ది 7వ కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం గోదావరిఖని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగింది. స్వాగత ఉపన్యాసం చార్టర్ ప్రెసిడెంట్, ప్రోగ్రాం చైర్మన్ తూముల రాజేశ్వర్ రావు నిర్వహించారు. సభ నిర్వహణ లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ బాలసాని స్వామి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. నూతన అధ్యక్షులుగా కంకణాల ముకుంద రెడ్డి, సెక్రటరీగా బలాసాని స్వామి గౌడ్, కోశాధకారిగా దేవినేని శ్రీనివాస రావు ఎన్నిక కాగా, వారితో పిడిజి ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి గోపాల్ రావు, కళావతి, లయన్స్ క్లబ్ ఆఫ్ స్పూర్తి అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మి వాణికి, సునీతకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎ.జయపాల్ రెడ్డి, బంక రామస్వామి, జయ ప్రకాష్ చౌడ, అశోక్ కుమార్, జూపూడి అమరేశ్వర్ రావు, ఏలేశ్వరం చంద్రమౌళి తదితరులున్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

రాజాపేట, ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో నామాల మల్లయ్య ఎర్రగుంట శంకర్ మృతిచెందగా కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగరాములు, మలయ్య కులపెద్దలు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

మోత్కూరు, ప్రభాతవార్త:

మోత్కూరు మున్సిపాలిటీ ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులపై చేస్తున్న దోపిడిపై ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆదేశాల మేరకు ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని వారు చేస్తున్న ఫీజు దోపిడీలు పాఠ్యపుస్తకాలపై అధిక ధరలు వసూలు చేస్తున్న విషయాన్ని ఎంఈవో శ్రీధర్‌కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం మోత్కూరు ఎంఈవో అందుబాటులో లేనందున ఆఫీసు కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి గనగాని నగేష్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అలకుంట నర్సింహా, కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్నగౌడ్, గిరిగిరి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళన ఫ్యామిలీ డే కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు క్లబ్‌లో ఆత్మీయ సమ్మేళన ఫ్యామిలీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణిలో లేడీస్ క్లబ్ ద్వారా ఎంతో చక్కటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ నెలలో పదవీ విరమణ పొందబోతున్న, గత నెలలో పదవీ విరమణ పొందిన పలువురు ఉన్నతాధికారుల సతీమణులను ఈ సందర్భంగా సన్మానించారు. ఇలాంటికార్యక్రమాల వలన అందరిలో ఐకమత్యం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ ఆర్జీ 2 అధ్యక్షురాలు సవితా మనోహర్, ఇతర జిఎంల సతీమణులు ప్రియదర్శిని, జయ, పద్మ, లేడీస్ క్లబ్ కార్యదర్శి బీనాసింగ్, నీరజ, స్వరూప, మెంబర్‌స రజిత, రజనీ తదితరులున్నారు.

# ఎస్‌బీఐ క్విజ్ పోటీలో తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం

తుర్కపల్లి, ప్రభాతవార్త:



రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత క్విజ్ ఇండియా పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మన్నె వారి తుర్కపల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థులు కే.రూప్సీ, పి.విజయ్‌లు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే రూ.5వేలు బహూకరించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు కే.వెంకటాచారి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి షేక్ పాదుల్లా వారికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు

## తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని తక్షణమే అమలు పరచాలి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు పరచాలని తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాలలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నాడు విలేకరులతో శేర్ నర్సా రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు,అతివృష్టి,అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఆదప కాలంలో రైతులకు అండగా ఉండే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలుచేసి ఉన్నట్లయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రైతుకలు అన్యాయం జరిగి ఉండేదన్నారు. అకాల వర్షాలతో గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏలాంటి సాయం అందించలేదని ఆరోపించారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోని రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని తక్షణమే అమలుచేయాలని లేకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి, తెలంగాణ రైతు ఐక్యవేదిక నాయకులు కాటిపల్లి నాగేశ్వర్‌రెడ్డి, యాల్ల అంజిరెడ్డి, రాజరెడ్డి, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక,ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పురపాలక,ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లో కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులు,డబుల్ బెడ్‌రూం ప్రాజెక్టు నిర్మాణం దాదాపు చివరి దశలో ఉన్నందున ప్రాజెక్టు కోసం తాగునీటి సౌకర్యం,కరెంటు సదుపాయం కల్పించాలని కోరగా స్పందించిన మంత్రి రోడ్లు భవనాలు శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి,సంబంధిత అధికారులకు నిధుల మంజూరు చేయాలని తెలుపగా వారు సానుకూలంగా స్పందించగా మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జగిత్యాల రూరల్ ఎంపిపి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## మెప్మా బిల్డింగ్‌ను ఇతరులకు ఇవ్వడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

మెప్మా బిల్డింగ్‌ను ఇతరులకు ఇవ్వడంపై బుధవారం కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు ఫిర్యాదు చేసిన 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతరులకు ఇప్పించడం సరికాదని వెంటనే మెప్మా వాళ్లకే అప్పగించాలని అన్నారు. ఈ మెప్మా భవనంలో పట్టణ మహిళా సమైక్య సమావేశాలను నిర్వహించుకోవడానికి అనువైన స్థలం,గతంలో ఇక్కడ మహిళలకు జ్యూట్ బ్యాగ్‌ల,కుట్టు మిషన్‌ల శిక్షణ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇప్పుడున్న పిడి ఎటువంటి శిక్షణలు ఇవ్వకపోగా మహిళా సంఘాలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇక్కడ సెంటర్‌ను తొలగించి బాలరక్ష భవన్‌కు అప్పగించడం జరిగిందని కావున వెంటనే మెప్మా వారికి ఆ భవనాన్ని అప్పగించాలని, జగిత్యాల మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న ఇంచార్జీ కమీషనర్ నాలుగు జిల్లా పదవులతోని ఏ కార్యాలయంలో సక్రమంగా బాధ్యతలు చేపట్టడం లేదని కలెక్టర్ విచారణ చేపట్టి మెప్మా వారికే బిల్డింగ్ అప్పగించాలని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బొద్దుల

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన పోరండ్ల రాజారాం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరారు. వెంటనే స్పందించి ఆయన రాజారాం కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. స్పందించి సహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్‌కు ఈసందర్భంగా రాజారాం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల శంకర్, పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు సిరిపురం నర్సయ్య, మాజీ సర్పంచ్ మామిడి కొమురయ్య, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్లా నాయకులు మామిడి రాజమల్లు, దశరథం, రాజారాం, సిరిపురం వీరేశం, రాజేశం తదితరులున్నారు.

## బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్‌కు సన్మానం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండలానికి చెందిన రాజన్న సిరిసిల్లా జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా పదవీ చేపట్టి సంవత్సర కాలం గడిచినందుకు ఈ సంవత్సర కాలలో పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల కోసం తాను చేసిన కృషిని అభినందిస్తూ తనను ముస్తాబాద్ మండలానికి చెందిన వారు కావడం మాకు ఎంతో గర్వంగా ఉందని మోర్రాపూర్ సర్పంచ్ భూక్యా దేవేందర్ నాయక్ వెంకటస్వామిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పరిధిపేట వెంకటేష్, సురేష్, రంజిత్, విశ్వనాథం, పొన్నాల సతీస్, బాబు, ప్రశాంత్ తదితరులున్నారు.

## మధుప్రియ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పాట చిత్రీకరణ

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల పాట చిత్రీకరణ ప్రముఖ జానపద సినీ గాయని పెద్దింటి మధుప్రియ ఆధ్వర్యంలో చిత్రీకరించారు. కాగా ఈ పాటకు గ్రామ సర్పంచ్ తొగారి అన్నపూర్ణ అశోక్ పెద్దింటి మల్లేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాగా గత సంవత్సరంలో కల్వచర్లలో ఎల్లమ్మ తల్లి బోనాల పాట చిత్రీకరించడం జరిగిందని, ఆ పాటకు మంచి స్పందన వచ్చిందని మల్లేష్ తెలిపారు. అలాగే గ్రామంలోని పోచమ్మల వద్ద ముందుగా పాటను చిత్రీకరించారు. అనంతరం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి గుడి వద్ద పాటను చిత్రీకరించడం జరిగిందని మధు ప్రియ తల్లిదండ్రులు పెద్దింటి మల్లేష్ సుజాతలు తెలిపారు. కాగా ఈ చిత్రానికి కెమరామెన్‌గా కమిలి వ్యవహరించారు.

## కవర్లు పంపిణీ చేసిన కౌన్సిలర్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని ఏడో వార్డులో బక్రీద్ పండుగ సందర్భంగా కవర్లు పంపిణీ చేసిన వార్డు కౌన్సిలర్ వల్లేపు రేణుక మొగిలి. వారి వెంట వార్డు ప్రజలు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ అన్నారు. కళాశాల వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా నృత్యాలు చేస్తూ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ కళాశాలలోఎక్కువ మంది విద్యార్థినీలు చదువుతున్నారు కాబట్టి ఆ విద్యార్థినీలు తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషిచేయాలని అన్నారు. కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో విద్యార్థినీలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం ఆర్జీ 2 ఏరియా టిబిజికెఎస్ బ్రాంచి సెక్రటరీ, ఓసిపి 3 సేఫ్టీ కమిటీ మెంబర్ ఇటికాల బాలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ తనకు ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్‌తో ఉన్న గత పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. అంతేగాకుండా ఓసిపి 3 కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో దుర్గాప్రసాద్ కీలక పాత్ర వహించారని కొనియాడారు. యూనియన్ లీడర్స్‌కు, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుక సంతోషాలతో గడవాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. కార్యక్రమంలో డ్రాగ్‌లైన్ ఇన్‌ఛార్జి ఆడేపు విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## ఇంటింటా బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో గ్రామ శాఖ నాయకులతో కలిసి 261వ బూత్‌లో ఇంటింటికి తిరిగి తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అగ్రహారం శేఖర్, రమేష్, మడకంటి వెంకటేష్, భానను చందర్, నీరటి శ్రీకాంత్, నీరటి వెంకటేష్, మడకంటి రాకేష్ తదితరులున్నారు.

## నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండలంలోని మోహినికుంట గ్రామంలో నాలుగు రోజుల క్రితం కొట్టూరి రాజమౌళి మృతి చెందగా, ఆ నిరుపేద కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబానికి ఆపదలో వెన్నంటి నిలిచి సహాయ, సహకారాలు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస రావు 25 కిలోల బియ్యం వితరణ చేయగా, గ్రామ అధ్యక్షుడు నారాయనోజు సతీష్ 2వేల రూపాయల ఆర్థిక సహాయం, రిక్కల లింగా రెడ్డి 2వేల రూపాయల నగదు సహాయం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్ రావు, కాసీం, శేఖర్ తదితరులున్నారు.

## కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా జంగపల్లి అజయ్

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా జంగపల్లి అజయ్ రెండవసారి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా జంగపల్లి అజయ్‌ను నియమిస్తూ బుధవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనపై నమ్మకంతో రెండవసారి మండల అధ్యక్షునిగా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# చొప్పదండి డిగ్రీ కళాశాల తరలింపును నిలిపివేయాలి

**- పురోహిత సంఘం అద్యక్షులు సింహాచలం ప్రభాకారచార్యులు**



చొప్పదండి ప్రభాతవార్త: నియోజక వర్గ కేంద్రమైన చొప్పదండిలోని డిగ్రీ కళాశాల తరలింపును అధికారులు వెంటనే నిలిపివేయాలని బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అద్యక్షులు సింహచల ప్రభాకార చార్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. నిరుపేద విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉన్న డిగ్రీ కళాశాల తరలించాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని అన్నారు. కరీంనగర్ దగ్గర ఉందన్న నేపంతో డిగ్రీ కళాశాల తరలించడం అన్యాయమని అన్నారు. చొప్పదండి కళాశాలను విద్యా శాఖమంత్రి నియోజక వర్గాన్ని తరలించడం ఇక్కడి నాయకత్వాన్ని ప్రశ్నించే తీరుగా ఉందని అన్నారు. చొప్పదండి నియోజక వర్గానికి ముందునుండి అన్యాయం జరుగుతుందని అన్నారు. విద్యార్థి నాయకులు కలిసి కట్టుగా కళాశాల తరలింపును అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు కె. శ్రీనివాస శర్మ, సంఘం కార్యదర్శి మణవళ చక్రపాణి, బైరి వెంకటసాయి, మురళిమోహానాచార్యులు, రవీందర్ శర్మ, ఫణిశర్మ, బహిరి కృష్ణమూర్తి, తదితరులు పాల్గోన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలువురు రజక సంఘం నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మున్సిపల్ పి. శాంతికుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. చొప్పదండి పట్టణంలో రజకుల సంఖ్య ఎక్కువగా ఉందని నిజాం పరిపాలనలో విరోచిత పోరాటం చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పొన్నాల చంద్రయ్య, మావురం మహేష్, మావురం అజయ్, నరుకుల్ల గంగరాజు, మునిగంటి గంగరాజు, పొన్నాల వెంకటేష్, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను పెన్నులను పంపిణి చేశారు. ఈ మేరకు గ్రామానికి చెందిన ఉదారం శ్రీనివాస్ కూతురు అన్విత పుట్టినరోజు సందర్భంగా అమే జ్ఞాపకర్థం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేశారు. ఆయన కూతురు గత మూడు సంవత్సరాల క్రిందట ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన ప్రతియేటా విద్యార్థులకు, పుస్తకాలను పెన్నులను పంపిణి చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రామస్వామి, ఎస్ఎంసి చైర్మెన్ ఓం ప్రకాష్, మార్కెటి కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్, నాయకులు ఉదారం కనుకచారి, మెండే కొమురయ్య, తదితరులు పాల్గోన్నారు.

## మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి తల్లి కొక్కుల లక్ష్మిదేవి మృతి చెందడంతోవారి కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామార్శించి సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ పట్టణ కన్వీనర్ మాదూరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, నాయకులు దూస రాము, కొక్కుల వెంకటేశం, తదితరులు పాల్గోన్నారు.

## రిషిక పిల్లల హస్పటల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గాయత్రి బ్యాంక్ సమీపంలో డాక్టర్ బి. రమేష్ రిషిక పిల్లల హస్పటల్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... పిల్లలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. వైద్యాన్ని వ్యాపార ధృక్పథంతో కాకుండా సేవా ధృక్పంథంతో చూడాలని వైద్యులకు సూచించారు. అనంతరం డాక్టర్ రమేష్ దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ రావికంటి రాజ్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండలో పద్మశాలి సంఘం సభ్యత్వాల నమోదు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో పద్మశాలి సంఘం మండలశాఖ అద్వర్యంలో జిల్లా పద్మశాలి సంఘం శాశ్వత సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చెపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి పాల్గోని మాట్లాడారు. పద్మశాలి సామాజిక వర్గం లోని ప్రతి ఒక్కరూ శాశ్వత సభ్యత్వాలను తీసుకోవాలని కోరారు. ఆర్నకొండలో యాబై మంది శాశ్వత సభ్యత్వాలు తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 175 శాశ్వత సభ్యత్వాలు పూర్తి అయ్యాయని వీటి సంఖ్యను మరింత పెంచాలని సంఘ భాద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్నం మునిందర్, మండల గౌరవ అద్యక్షులు గ్యాజంగి రాములు, మండల అద్యక్షులు మచ్చ రమేష్, జిల్లా నాయకులు దండె క్రిష్ణ, మండల కార్యదర్శి గాలిపెల్లి రమణయ్య, కోశాధికారి ఎలిగేటి మల్లేశం, నాయకులు కస్తూరి శ్రీదర్, ఎనగందుల మల్లికార్జున్, దూస సతీష్, గౌడ ఆనంద్, చిందం భూపతి, పోలు రవి, ఎనగందుల వెంకటేశం, దూస మురళి, దూస రవీందర్, దూస భూమయ్య, చిందం లక్ష్మినారాయణ, ఎనగందుల కృష్ణ, వేణు, పలువురు సంఘ సభ్యులు పాల్గోన్నారు.

## రైతులకు న్యాయం చేయండి

ఓదెల, ప్రభాత వార్త:



రైతులకు న్యాయం చేయాలని పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఓదెల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కె. రమేష్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 2018లో ఏర్పాటు చేసిన ధరణిలో జరిగిన పొరపాట్ల వలన రైతులు నష్టపోయారని, భూముల రిజిస్ట్రేషన్‌లో తప్పులు జరిగాయని వాటిని వెంటనే సవరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ధరణిలో మార్పులు, చేర్పుల కొరకు కమిటిని నియమించాలని కోరారు. రైతుల యొక్క ఫిర్యాదులను స్వీకరించి వాటిని సర్వే చేసి వారి యొక్క భూమిని వారికి రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, మల్లయ్య, శ్రీనివాస్, వెంకయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన నేత్రదాత నూనె రాకేష్ (23) సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత తల్లి మంజుల, సోదరి పవిత్ర, బాబాయ్ నూనె రమేష్ కు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి రేణుక, సర్పంచ్ పోతుగంటి రాజు లు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, సంతోష్, సారంగపాణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి వచ్చిన బంధుమిత్రులకు అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. సమాజ హితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కెయస్ వాసు, పృథ్వీ, లయన్ రాజేందర్, త్రివేది అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా పివి నరసింహ రావు జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... పివి నరసింహ రావు తొలి తెలుగు ప్రధాని అని, గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త, తెలంగాణ ముద్దుబిడ్డ పివి నరసింహ రావు అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహానీయుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, ఎండి. ఇమ్రాన్, ఎండి. సలీం, పుల్లూరి సదానందం, సుంకరి రమేష్, కలమల్ల రామకృష్ణ, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత జీవనానికి ఆధ్యాత్మికత, భక్తి అవసరం

**- జిల్లా పాలనాధికారి ఆర్.వి.కర్ణన్**

**- అంగరంగ వైభవంగా జగన్నాథ రథయాత్ర ప్రారంభం**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో ఇస్కాన్ మెట్పల్లి, ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఆధ్యాత్మిక నగరంగా రూపు దిద్దుకుంటుందని, ఎక్కడైతే ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందో అక్కడ ప్రశాతంత చేకూరుతుందని వారు తెలిపారు. పూరిలో జరిగే జగన్నాథ రథయాత్ర మాదిరిగా కరీంనగర్‌లో అంగరంగ వైభవంగా రథయాత్ర నిర్వహించడం నగరానికి గర్వకారణమని వారు తెలిపారు. ఇంకొక అతిధి కరీంనగర్ పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. కరీంనగర్ ప్రజలంతా ఆ జగన్నాథ స్వామి కృపతో ప్రశాంత జీవితం గడపాలని, ప్రశాంతత లేని సమాజం అశాంతికి లోనవుతుందని, సమాజంలో శాంతి, మత సామరస్యం, సౌభ్రాతృత్వం కావాలని, ఆధ్యాత్మికత భక్తి ఉన్న చోట, సామరస్య, శాంతి, నెలకొంటుందని వారు తెలిపారు. తదనంతరం మేళతాళాలతో, నృత్యాలతో, కోలాటాలతో, డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా శోభాయమానంగా కరీంనగరన పురవీధుల గుండా వేలాది మంది తరలిరాగా జగన్నాథ రథోత్సవం యాత్ర ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రియాంక ఐఏఎస్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, ఇస్కాన్ మెట్పల్లి ప్రభుదాస్, జగన్నాథ రథయాత్ర కమిటీ చైర్మన్ కన్న కృష్ణ, ప్రజ్ఞా భారతి చైర్మన్ డాక్టర్ ఎల్.రాజభాస్కర్‌రెడ్డి, కో చైర్మన్లు కోమల్ల రాజేందర్‌రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, మందల నగేష్‌రెడ్డి, దేశిని శ్రీనివాస్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, డాక్టర్ ఎడవల్లి విజయేందర్ రేవడ్డి, డాక్టర్ శైలజ, సిఎడి నిరంజనాచారి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని, భారత ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపుకలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లాలోని తహాశీల్దార్లతో జూమ్ వీడియో సమావేశం నిర్వహించి, స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమీషన్ నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తహాశీల్దార్‌లకు సూచించారు. జిల్లాలో ఇంటి సర్వే పూర్తి చేసి, సదరు వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. 6ఓట్ల కంటే అధికంగా ఒక ఇంటిలో ఓటర్లు ఉంటే ఆ ఇంటి నెంబర్‌కు ఎన్నికల నిమిత్తం సబ్ సెంటర్లు ఇచ్చి ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దాదాపు 7వేల 72ఓటర్లు ఇంట్లో 6 ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం 8 తీసుకొని ఆ ఇంటి నెంబర్, సబ్ నెంబర్లు సృష్టించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతన ఓటర్ల నమోదు జులై 13 నాటికి పూర్తి చేయాలని, ఆగస్టు 2న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచూరించాలని అన్నారు. జిల్లాలో ప్రతీ దరఖాస్తు యొక్క ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట మాధవ రావు, వీరబ్రహ్మాచారి, తహాశీల్దార్లు, ఎలక్షన్ డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

## హైమాస్ లైట్లను పరిశీలించిన డిప్యూటీ సీఈవో



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను రాజన్న సిరిసిల్ల జడ్పీ డిప్యూటీ సీఈవో ఎం.గీత బుధవారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద, నర్సింగాపూర్‌లో లక్ష రూపాయలతో ఈ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ లైట్లకు ఆన్లైన్ పేమెంట్ ఉండడంతో స్వయంగా పరిశీలించి ఫోటోలు ఆన్‌లైన్‌లో చిత్రీకరించారు. ఈమె వెంట ఎంపిడివో రవీందర్ ఉన్నారు.

# ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటు సమర్ధవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.బుధవారం జిల్లా పోలిస్ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ, జిల్లాలో నిర్వహించే గ్రూప్ ఫార్ కేంద్రాల వద్ద పకడ్బందిగా బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో నమోదు అయిన కేసులు గ్రేవ్ నాన్‌గ్రేవ్ కేసులు వాటిపై చేసిన దర్యాప్తు విచారణ స్దితి గతులు వివరాలను ఎప్పటికప్పుడు తెలియాజేయాలని అన్నారు. క్యాలిటి ఆఫ్ ఇన్విస్టిగేషన్ ప్లాన్ అఫ్ యాక్షన్ దర్యాప్తులో ఉండాలని నేరస్తులకు చట్ట ప్రకారం పడే శిక్ష తప్పించుకోకుండా రికార్డుల నిర్వహణ సాక్షధారాల సేరణ ఉండాలిని అన్నారు. పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్లును త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసుల విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో భాదితులకు న్యాయం జరగుటకు అస్కారం ఉంటుందని అన్నారు. నాన్బెలబుల్ వారెంట్స్ సంబందిత వ్యక్తులకు జరిచేయడంలో ఎలాంటి జాప్యం కాని నిర్లక్ష్యంగా వ్యవారించకుండ చూసుకోవాలని అన్నారు. గ్రామాలను అధికారులు విలేజ్ ఆఫీసర్స్ సందర్శిస్తూ ప్రజలతో మమేకమౌతు వారి సమస్యలు తెలసుకోవాలని అన్నారు.గురువారం తోలి ఏకదశి ,బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. గత నెలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రజలకు సమర్ధ వంతమైన సేవలందించిన 28 అధికారులకు, సిబ్బందికి ప్రశంశ పత్రాలు అందజేసి అభినందించారు. వరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తు ప్రత్యేక పోలీస్ నిఘ ఉంచాలని అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ నిర్వహించిన సురక్ష దినోత్సవం,తెలంగాణ రన్ తో 22 తేది వరకు నిర్వహించిన కార్యక్రమాలను విజయవతం చేయడంలో కృషి చేసిన అధికారులకు జిల్లా ఎస్పి అభినందించి రివార్డ్స్ అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి విశ్వ ప్రసాద్, నాగేంద్రక చారి, రవికుమార్, సిఐలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎక్కువ రుణాలు అందజేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అర్హులైన వారికి బ్యాంకర్లు అధికంగా రుణాలు మంజూరు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు.బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలు,సూక్ష్మ మధ్య తరహా రుణాలు,గృహ నిర్మాణం,విద్యా రుణాలు ఎక్కువ మొత్తంలో మంజూరు చేయాలని అన్నారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో 4519.60 కోట్ల రుణ ప్రణాళికకు గాను,3216.59 కోట్ల వివిధ రుణాలు అందించి 71.14 శాతం లక్ష్యాన్ని బ్యాంకులు సాధించారని అన్నారు.4691.26 కోట్లు డిపాజిట్లు,5922.10 కోట్లు అడ్వాన్సులు రూపేణ అందించడం జరిగాయని తెలిపారు.పంట రుణాల క్రింద 1655.31 కోట్లు,వ్యవసాయేతర రుణాలకు 984 కోట్లు,గృహ నిర్మాణంకు 47.87 కోట్లు,విద్యా రుణాలకు 15.54 కోట్లు,ఎమ్ఎస్ఎమ్ఈ కింద 287.39 కోట్లు,పిఎమ్ఈజిపి 237 మంది లబ్దిదారులకు 1299.91 లక్షలు,ప్రధాన మంత్రి ముద్ర లోను క్రింద 14767 మందికి 146.99 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామీణ మహిళా సంఘాలకు 709.80 కోట్లు,పట్టణ మహిళా సంఘాలకు 50.21 కోట్లు రుణాలు అందించడం జరిగాయని తెలిపారు.పిఎమ్ఎఫ్ఎమ్ఈ క్రింద ఇప్పటి వరకు 133 మందికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ట్రైకార్ స్కీమ్ క్రింద 31 మందికి సిబ్సిడీ రిలీజ్ చేయగా,27 యూనిట్ల గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు.పిఎం స్వానిధి క్రింద మొదటి విడతలో 11464,రెండవ విడత 4494,మూడవ దశలో 245 మందికి మంజూరు చేశామని,మిగితావి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.రుణాలు తిరిగి చెల్లించే విషయంలో సంబంధిత శాఖల అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో ఎన్‌పిఎ తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 5147.62 కోట్లు రుణ ప్రణాళికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ తేజ్ దీప్త బెహరా,నాబార్డ్ ఎజియం మనోహర్‌రెడ్డి,యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి,డిఆర్డీఓ లక్ష్మినారాయణ,వివిధ శాఖల అధికారులు,వివిధ బ్యాంకుల కంట్రోలర్స్ ,బ్యాంక్ మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ఒక జీవన విధానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్**

**తిమ్మాపూర్:** రహదారి భద్రత నినాదం కాదని మనం అనుసరించాల్సిన జీవన విదానం అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో కొత్తపల్లిహవేలిలో బుధవారం ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రహదారి ను ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలిపారు. భారత దేశంలో సంవత్సరానికి అక్ష అరవై వేల మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణిస్తున్నారని అందులో ఎక్కువ శాతం మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాటిని నివారించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలిపారు.త్రాగి వాహనం నడపడం,విశ్రాంతి లేకుండా వాహనంనడపడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడించారు.రహాదారి భద్రత నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. అంతేకాకుండ ాప్రయాణీకులను గమ్య స్దానాలకు సురక్షితంగా చేర్చాల్సిన బాద్యత ఆటో డ్రైవర్లపై ఉందని ,వారు డ్రైవింగ్ చేసేటప్పుడు యూనిఫామ్ దరించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు.తనిఖీలు చేపట్టడం ద్వారా వివిద శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నిర్వహకులు ఘన్ శ్యాం ఓఝూ అనుమోలు ఓఝూ పెంటిరాజు, ముకల జయరాములు,ఉప్పల శ్రీనిధి, తదితరులు పాల్గోన్నారు.

